01 page 17_01 page 17.qxd 16-05-2026 PM 10:22 Page 1

కర్నూలు | నంద్యాల వార్త
17 మే 2026 ఆదివారం పేజీలు 4

బ్లాక్ స్పాట్స్ పరిశీలన..

: యాత్ర బస్సును ప్రారంభించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ

కర్నూలు, మే 16, ప్రభాతవార్త : కర్నూలు జిల్లా పంచలింగాల టోల్‌గేట్ వద్ద నిర్వహించిన బ్లాక్ స్పాట్స్ పరిశీలన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్లాక్ స్పాట్స్ పరిశీలన యాత్ర బస్సును జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం పంచలింగాల టోల్‌గేట్ పరిసర ప్రాంతాల్లో గుర్తించిన ప్రమాదకర ప్రాంతాలను పరిశీలించిన అధికారులు, రోడ్డు ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన చర్యలపై పోలీసు శాఖ మరియు హైవే అధికారులకు పలు సూచనలు చేశారు. రోడ్డు భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలని, ప్రమాదాలకు దారితీసే కారణాలను వెంటనే గుర్తించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రత్యేకంగా బ్లాక్ స్పాట్స్ ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం, వాహనాల వేగ నియంత్రణ చర్యలు చేపట్టడం, సరైన లైటింగ్ సదుపాయం కల్పించడం, రహదారి గుర్తులను స్పష్టంగా ఏర్పాటు చేయడం వంటి అంశాలపై దృష్టి సారించాలని సూచించారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తూ అప్రమత్తంగా వాహనాలు నడపాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

ప్రజాసేవ చేస్తూనే ఉంటాం.. మంత్రి టీజీ భరత్..!

: మాజీ రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్ పుట్టినరోజు సందర్భంగా.. ఉచిత వివాహాలు..
: మోర్య ఇన్‌లో ఒక్క జంటకు రూ.80వేల చెక్కు అందజేసిన మంత్రి టీజీ భరత్ గుప్తా..
: డబ్బుల కోసం రాజకీయాలు చేయడం లేదన్న మంత్రి

కర్నూల్ హాస్పిటల్ మే 16 ప్రభాతవార్త : ఎన్నికల్లో ఓడినా, గెలిచినా ప్రజాసేవలోనే ఉన్నామని, ఉంటామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా అన్నారు. తన తండ్రి, మాజీ రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్ పుట్టినరోజు సందర్భంగా 60 జంటలకు ఉచిత వివాహాలు జరిపించారు. మోర్య ఇన్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్, కుటుంబ సభ్యులు పాల్గొని ఒక్కో జంటకు రూ.80వేల చొప్పున చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ గుప్తా మాట్లాడుతూ పేదవారు పెళ్లిళ్లు చేసుకోవాలంటే ఆర్థికంగా ఎంతో ఇబ్బంది ఉంటుందన్నారు. ఈ ఉద్దేశంతోనే తన తండ్రి పుట్టినరోజును పురస్కరించుకొని ప్రతి ఏడాది కుల, మతాలకు అతీతంగా ఉచిత వివాహాలు జరిపిస్తున్నట్లు చెప్పారు. ఇదివరకే నూతన వధూవరులకు పట్టు వస్త్రాలు, కాలి మెట్టెలు, బంగారు తాళిబొట్టు పంపిణీ చేశామన్నారు. నూతన వధూవరులు దురలవాట్లకు బానిసలు కాకుండా జీవితంలో పైకి ఎదగాలని ఆయన కోరారు. కర్నూలు ప్రజలకు అన్ని రంగాల్లో సేవా కార్యక్రమాలు చేస్తున్నాం అని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా సేవ చేస్తున్నట్లు చెప్పారు. తలసేమియా రోగుల కోసం రూ.1కోటి విరాళమిచ్చి భవనం నిర్మిస్తున్నామన్నారు. కర్నూలు అభివృద్ధి కోసం టీజీ వెంకటేష్ ఎంతో కృషి చేశారని, ఆయన బాటలోనే తాను కూడా పయనిస్తున్నట్లు చెప్పారు. తన తండ్రి చేసినదానికంటే ఎక్కువగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. రాజకీయాల ద్వారా డబ్బులు సంపాదించాలన్న ఆలోచన తమకు లేదన్నారు. తాము వ్యాపారాలు చేసుకుంటూ రాజకీయాల్లో ఉన్నామన్నారు. ఏ ఆదాయం లేని వారు రాజకీయాలలో ఉండి డబ్బులు దోచుకుంటారన్నారు. తాము మాత్రం కర్నూలు అభివృద్ధి కోసమే కష్టపడుతున్నట్లు చెప్పారు.

ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణపై.. ప్రత్యేక చర్యలు

- నగర పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత
- రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా

కర్నూలు మున్సిపల్, మే 16, ప్రభాతవార్తః నగరంలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం, ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణపై ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా అన్నారు. శనివారం స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా వెంకటరమణ కాలనీలోని వీనస్ కాలనీ, రైతుబజార్‌లో ప్లాస్టిక్ ఫ్రీ స్టేట్ అనే థీమ్‌తో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి, జిల్లా కలెక్టర్ ఏ సిరి పాల్గొని అధికారులు సిబ్బందితో కలిసి స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా ఏర్పాటు చేసిన జ్యూట్ బ్యాగులను ప్రజలకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం విజయవంతం కావాలంటే ప్రజల సహకారం అత్యంత కీలకమన్నారు. కర్నూలు నగరంలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ఈవిధానం అమలులోకి వస్తే ఇంటి చెత్తను కాల్వలో వేయడం తగ్గి డ్రైన్లు బ్లాక్ అయ్యే సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. గత ఏడాది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి జపాన్ రోడ్‌షోకు వెళ్లిన సందర్భాన్ని గుర్తుచేస్తు అక్కడి మేయర్, కార్పొరేషన్‌తో అవగాహన ఒప్పందం చేసుకున్నామన్నారు. జపాన్‌లో ప్రజలు పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తారని అక్కడ రోడ్లు కూడ ఇళ్లంత శుభ్రంగా ఉంటాయన్నారు. జిల్లా కలెక్టర్ డా.ఏ సిరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మూడవ శనివారం ఎంతో ప్రతిష్టాత్మకంగా స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్య క్రమం నిర్వహిస్తోందన్నారు. ప్రజలు తప్పనిసరిగా పొడిచెత్త, తడిచెత్తను వేరు చేసి ఇవ్వాలని శానిటరీ వ్యర్థాలు, ప్రమాదకర వ్యర్థాలను ప్రత్యేకంగా పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని సూచించారు. నగర పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా 91 ఈ ఆటోలను మూడు దశలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ అందించనున్నట్లు తెలిపారు. జిల్లాలో వున్న లెగసీ వెస్ట్‌లో తొలగింపుతో పాటు ప్రతిరోజు ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను కూడ సమర్థవంతంగా నిర్వహిస్తే భవిష్యత్తులో మళ్లి ఈ సమస్య రాదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి మండలానికి ఒక స్వచ్ఛరథం అందించామని ప్లాస్టిక్ కార్డ్‌బోర్డు, పాత బట్టలు వంటి వ్యర్థాలను ఇచ్చిన వారికి రజువారి అవసరాల వస్తువులు అందించే కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్‌కు స్పెషల్ ఆఫీసర్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత కర్నూలు నగరాన్ని ...

• వివరాలు 2లో

వార్డుల సమస్యలపై..
కమిషనర్‌కు వినతి

కర్నూలు అర్బన్ మే 16 ప్రభాతవార్త : కల్లూరు అర్బన్ పరిధిలోని 16 వార్డులలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కర్నూలు మున్సిపల్ కమిషనర్‌ను కోరిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డిఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులో పలు ప్రాంతాల్లో రోడ్లు దెబ్బతినడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, డ్రైనేజీలు సరిగా లేక మురుగు నీరు నిల్వ ఉండటంతో ప్రజారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని పనిచేయని వీధి లైట్లను వెంటనే మరమ్మతు చేసి ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని కమిషనర్‌ను కోరారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

రహదారి విస్తరణ పనులను పరిశీలించిన మంత్రి బీసీ



బనగానపల్లె, మే 16 ప్రభాతవార్త: బనగానపల్లి-కోవెలకుంట్ల బీటీ రహదారిని రెండు లైన్ల నుంచి నాలుగు లైన్లుగా విస్తరిస్తూ చేపడుతున్న అభివృద్ధి పనులను రాష్ట్ర రహదారులు మరియు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి శనివారం ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జరుగుతున్న రహదారి విస్తరణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులను సాధ్యమైనంత వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రజలకు మెరుగైన రహదారులు, రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పని చేస్తోందని మంత్రి తెలిపారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాల విషయంలో ఎలాంటి రాజీ పడకుండా అధికారులు పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై వైఎస్సార్సీపీ విమర్శలు

కర్నూలు అర్బన్, మే 16 ప్రభాతవార్త : రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి ప్రజలపై భారం మోపుతున్నారని వైఎస్సార్సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్ రెడ్డి కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, స్పెషల్ వ్యాట్ పేరుతో 4 శాతం, రోడ్డు సెస్ పేరుతో రూ.1

వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల ముందు ధరలు పెంచబోమని హామీ ఇచ్చిన నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ఇప్పుడు ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. గ్యాస్ సిలిండర్ల ధరలు కూడా పెంచి మహిళలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని, ఉచిత సిలిండర్ల హామీ సక్రమంగా అమలు కాలేదన్నారు. స్పెషల్ వ్యాట్, రోడ్డు సెస్‌ను వెంటనే రద్దు చేయాలని వైఎస్సార్సీపీ డిమాండ్ చేస్తోందని తెలిపారు.

పరిశుభ్రమైన వార్డు, గ్రామాలే ఆరోగ్యకరమైన సమాజానికి పునాది

: ఆదోని లో "స్వర్ణ ఆంధ్ర" స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా టీడీపీ అధ్యక్షులు గుడిసె ఆది కృష్ణమ్మ

ఆదోని, మే 16, ప్రభాతవార్త : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం నెలలో ప్రతి మూడవ శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆదోని నియోజకవర్గం మండిగిరి గ్రామ పరిధిలో నిర్వహించిన పరిశుభ్రత కార్యక్రమంలో జిల్లా టీడీపీ అధ్యక్షులు గుడిసె ఆది కృష్ణమ్మ , డి ఎల్ పి ఓ తిక్కమ్మ పాల్గొన్నారు. గ్రామాలను పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ప్రజలకు స్వచ్ఛతపై అవగాహన కల్పిస్తూ, పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని ఆమె పిలుపునిచ్చారు. మండిగిరి అర్బన్ గ్రామ పంచాయతీలో గ్రీన్

అంబాసిడర్ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటి నుంచి సేకరించిన చెత్తను షెడ్యూల్ ప్రకారం కేంద్రానికి తరలించి, అక్కడ తడి చెత్త - పొడి చెత్తగా వేరు చేసి ఎరువుగా తయారు చేసే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా 10 పొదుపు సంఘాల మహిళలకు ఎంఓయూ పత్రాలు అందజేయడం జరిగింది. ఈ మహిళలు తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి సేంద్రీయ ఎరువుల తయారీలో భాగస్వామ్యం కావడంతో పాటు గ్రామాల్లో స్వచ్ఛతపై అవగాహన కార్యక్రమాలను కూడా నిర్వహించనున్నారు. ఇటువంటి కార్యక్రమాలు గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో ఎంతో ఉపయోగ పడతాయని గుడిసె ఆది కృష్ణమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ ఎక్స్ ఎంపీపీ మురళి బజారప్ప దేవేంద్ర బాబురావు సాధిక్ వలి, రవి అసెన్ భాష గ్రీన్ అంబాసిడర్ కార్మికులు గ్రూప్ పొదుపు గ్రూపు సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు

యూరియా అక్రమ నిల్వలు, అధిక ధరల విక్రయాలపై, కలెక్టర్ సీరియస్

కర్నూలు అర్బన్ మే 17 ప్రభాతవార్త : కర్నూలు జిల్లాలో ఎరువుల విక్రయాల్లో అక్రమాలు జరిగితే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి హెచ్చరించారు. శనివారం పాత బస్టాండ్ సమీపంలోని సూర్య ట్రేడర్స్, బంగారుపేటలోని శ్రీ శివ రామకృష్ణ ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డుల్లో ఉన్న స్టాక్‌కు, గోదాములో ఉన్న స్టాక్‌కు తేడాలు కనిపించడంతో శ్రీ శివ రామకృష్ణ ఎరువుల దుకాణం లైసెన్స్‌ను సస్పెండ్ చేశారు. జిల్లాలో ఇప్పటివరకు మొత్తం 15 ఎరువుల దుకాణాల లైసెన్సులను సస్పెండ్ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. రైతులకు ఎరువులు విక్రయించిన వెంటనే బిల్లులు ఇవ్వాలని, ఈ పాస్ యంత్రంలో నమోదు చేయాలని, రైతుల ఫోన్ నంబర్లు తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. రైతుల ఆధార్, ఓటీపీ లేదా వేలిముద్ర ధృవీకరణతోనే ఎరువుల విక్రయాలు నమోదు చేయాలన్నారు. గత మూడు సంవత్సరాల సగటుతో పోల్చితే ఈ సమ్మర్ సీజన్‌లో యూరియా అమ్మకాలు అధికంగా ఉన్న దుకాణాలను హాట్‌స్పాట్ అవుట్‌లెట్లుగా గుర్తించి ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యూరియా అక్రమ నిల్వలు, అధిక ధరల విక్రయాలపై నిరంతర తనిఖీలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ సాలు రెడ్డి, కర్నూలు మండల వ్యవసాయ అధికారి రుఫస్ పాల్గొన్నారు.

బనగానపల్లెలో విస్తృతంగా పర్యటించిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

బనగానపల్లె, మే 16 ప్రభాత వార్త: రాష్ట్ర రహదారులు మరియు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి శనివారం బనగానపల్లె మండలంలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. మండలంలోని యనకండ్ల వద్ద బనగానపల్లె బైపాస్‌ను కలిపే రహదారి నిర్మాణ పనులను మంత్రి ప్రత్యక్షంగా పరిశీలించారు. ఇందులో భాగంగా ఎస్ఆర్‌బీసీ కాలువపై నిర్మిస్తున్న వంతెన పనులను తనిఖీ చేసి, అధికారులకు పలు సూచనలు చేశారు. పనులు నాణ్యతతో పాటు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి, సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కళాశాల అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. తదుపరి అవుకుమెట్ట ప్రాంతంలో పేదలకు పంపిణీ చేయనున్న ఇళ్ల పట్టాల స్థలాలను పరిశీలించారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర ,,స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి మోటారు సైకిల్ పై వచ్చిన ఎమ్మెల్యే

- నో వెహికల్స్ డే ను పాటించిన ఎమ్మెల్యే
నందికొట్కూరు,మే 16,ప్రభాతవార్త: దేశ ప్రధాని నరేంద్రమోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు డీజిల్, పెట్రోలు వాడకం తగ్గించి ఇంధనం పొదుపు చేసే కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గం శాసనసభ్యులు గిత్త జయసూర్య నో వెహికల్స్‌డే ను పాటించారు. శనివారం నందికొట్కూరు పట్టణంలో 18వ వార్డు కోటా వీధిలో జరిగే స్వర్ణాంధ్ర ..స్వచ్ఛాంధ్ర కార్యక్రమాని అల్లూరు నుండి ఎలాంటి హంగామా ఆర్భాటం లేకుండా మోటారు సైకిల్ ఒక్కడే వచ్చి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు పరిసరాల పరిశుభ్రత ఎంతో అవసరమని, దీనిపై ప్రతి ఒక్కరు

భాధ్యతతాయుతంగా చూడాలని,స్వచ్ఛత కార్యక్రమాల కొరకు శ్రమదానం చేసి పరిశుభ్రాంధ్రప్రదేశ్ సాధించే సంకల్పానికి అందరు కట్టుబడి ఉండాలని, గ్రామాలలో పట్టణంలో ప్రతి ఒక్కరికి స్వచ్ఛతపై అవగాహాన కల్పించే దిశగా కార్యక్రమాలు చేపట్టాలని, భవిషత్తుతరాలకు ఆరోగ్యవంతమైన, ఆనందకరమైన ఆంధ్ర రాష్ట్రాన్ని తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిస్తాయిలో నిషేదించాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం స్తానికులు, అధికారులు స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేశారు. మోటారు సైకిల్ వచ్చిన ఎమ్మెల్యే నాయకులు, ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ జి.వెంకటరామిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ మురుతుజావలి, మాజీ కౌన్సిలర్లు జి.బాస్కర్‌రెడ్డి, ధర్మారెడ్డి, సచివాలయ సిబ్బంది, మున్సిపల్ కార్మీకులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా..
అన్ని పోలీసు స్టేషన్‌ల్లో స్వచ్ఛబారత్

నంద్యాలక్రైమ్, మే 16,ప్రభాతవార్త : నంద్యాల జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్‌ల్లో స్వచ్ఛంద్రా స్వర్ణాంద్రా కార్యక్రమము చేపట్టారు జిల్లా యస్పి సునీల్ షేరాన్ అదేశాల మేరకు శనివారము జిల్లాలో అన్ని పోలీసుల స్టేషన్‌ల్లో పోలీసులు చెత్త ప్లాస్టిక్ లాంటి వాటిని నిషేదించాని పిలుపు నిస్తు ఈకార్యక్రమము చేపట్టారు.

పొదుపు మహిళలు బ్యాంకుల రుణాలను సద్వినియోగము చేసుకొండి

కోవెలకుంట్ల, మే 16, ప్రభాతవార్త : పొదుపు సంఘాల మహిళలు బ్యాంకులో రుణాలు పొంది వాటిని ద్వారా కుటుంబాలను బలోపేతము చేసుకోవాలని రాష్ట్ర రోడ్డు భవనాలు, పెట్టుబడులు, మౌళిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్దనరెడ్డి సూచించారు స్వచ్ఛంద్రా స్వర్ణాంధ్రా కార్యక్రమంలో బాగంగా శనివారము మండల కేంద్రమైన సంజామలలో అయన పాల్గొన్నారు. అక్కడ పొదుపు సభ్యులు ఏర్పాట్లు చేసిన స్టాళ్లను అయన పరిశీలించారు. అయన పొదుపు సంఘాల సభ్యులతో మాట్లాడుతూ పొదుపు సంఘాల సభ్యుల అర్థిక స్థితి గతులను అడిగి తెలుసుకున్నారు. డ్రాక్రా సంఘాల సభ్యులు స్వయంగా స్టాళ్లు నిర్వహిస్తు ఉపాది పొందడము బ్యాంకు రుణాలు పొంది వాటిని సద్వినియోగము చేసుకోవాలన్నారు. తమకుంటు బాద్యతలు నిర్వహిస్తునూ వ్యాపారవేత్తలుగా ఎదిగిన తీరును మంత్రి అబినందించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథధకాలు బ్యాంకు రుణాలను సద్వినియోగము చేసకుని అరికథకంగా ఉదగాలన్నారు. మహిళలు కష్టపడి పని చేసిఉన్నత స్థాయికి ఎదిగితే సమాజములో మరింత గౌరవము గుర్తింపు పెరుగుతుందన్నారు. మీరు స్వయంగా ఉపాది పొందడముతో పాటు మరెందరికో ఉపాది కల్పించే స్థాయికి ఎదగాలని కోరారు. డ్రాక్రా సంఘాల గ్రూపులు రాజకీలయకు అతీతంగా పని చేయాలని మంత్రి సూచించారు.డ్రాక్రా సంఘాల మహిళల విజయం ఎగాధలు అందరికి స్పూర్థిదాయకముగా ఉన్నామని మంత్రి అన్నారు. సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తుల స్టాళను పరిశీలించారు. వ్యవసాయ ఉత్పత్తునలు చూసి మంత్రా అబినందించారు. ఈసందర్బముగా అర్గానిక్ ఫార్మింగ్ విదానలు గురించి స్టాళ్ల నిర్వహకులను అడిగి తెలుస కున్నారు. సేంద్రీయ వ్యవపసాయ ఉత్పత్తుక్లఉ అయ్యే వ్యయం ఉత్పాదకత మార్కెట్ డిమాండు రైతులకు లాభసాటితనము వంటి అంశాలపై మంత్రి అరా తీశారు. అర్గానిక్‌వ్యవసాయ ఉత్పత్తుల దిగుబడులు మరింత పెంచేందుకు కృషి చేయాలని మంత్రి సూచించారు.

అనధికార లేఅవుట్‌లపై కఠిన చర్యలు తప్పవు

- నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు - ఎల్ఆర్ఎస్ మేళాకు విశేష స్పందన

కర్నూలు మున్సిపల్, మే 16, ప్రభాతవార్త: నగర పరిధిలో ఉన్న అనధికార లేఅవుట్‌లపై కఠిన చర్యలు తప్పవని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు హెచ్చరించారు. శనివారం స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో రెండవరోజు ఎల్ఆర్ఎస్ మేళా నిర వ్యహించారు. రెండురోజుల పాటు నిర్వహించిన ఈమేళాకు ధరఖాస్తుదారుల నుండి విశేష స్పందన లభించింది, ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అనధికార లేఅవుట్‌ల అధికారులు తప్పనిసరిగా ఎల్ఆర్ఎస్ ప్రక్రియ పూర్తిచేసుకొని లేఅవుట్‌లకు క్రమబద్ధికరించుకోవాలని సూచించారు. ప్రక్రియ పూర్తిచేయకుండా వదిలేస్తే అయా లేఅవుట్‌లు అనధికార లేఅవుట్‌గానే పరిగణించబడతాయని స్పష్టం చేశారు. ఇప్పటికే వాటిపై కఠిన చర్యలు ప్రారంభించామని ఇందులో ఎలాంటి ఒత్తిడిలకు తలొగ్గేదిలేదన్నారు. శుక్రవారం, శనివారం నిర్వహించిన మేళాలో 39 మందికి ప్రొసిడింగ్స్ జారీచేయగా తద్వారా కార్పొరేషన్‌కు రూ.36 లక్షల ఆదాయం సమకూర్చినట్లు వెల్లడించారు. అలాగే షాట్‌పాల్ ఉన్న ధరఖాస్తులకు అవసరమైన పత్రాలు సమర్పించాలని 466 మందికి ఇంటిమేషన్ ఇచ్చామన్నారు. ఫీజులు చెల్లించి ధరకాస్తు ప్ర క్రియ పూర్తిచేసుకోవాలని మరో 424 మందికి సమాచారం అందినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఇంచార్జ్ సిటిప్లానర్ వైవి వెంకటరమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయాల్లో అమావాస్య పూజలు

హొలహార్వి, మే 16, ప్రభాతవార్త; మండలంలోని బాపురం బసవేశ్వరస్వామి, గూళ్యం గాదిలింగేశ్వరస్వామి, క్షేత్రగుడి ఆంజనేయస్వామి, బల్లోట బసవేశ్వరస్వామి ఆలయాల్లో శనివారం అమావాస్య పూజలు ఘనంగా నిర్వహించారు. అమావాస్య సందర్భంగా స్వాములవారికి ఆకుపూజలు, పంచామృతాభిషేకం, గణపతి పూజ తదితర విశేష పూజలు చేపట్టారు. సాయంత్రం స్వాములవారికి మంగళహారతులు, నందికోలు, ఖడ్గ ప్రదర్శన తదితర సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం స్వామివారి ఉత్సవమూర్తులను పల్లకిలో ఉంచి ఊరేగించారు. అమావాస్య సందర్భంగా గూళ్యం గాదిలింగేశ్వరస్వామి దర్శనం కోసం ఆంధ్ర, కర్ణాటక నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. స్వామివారికి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. భక్తుల కోసం ఆలయ కమిటీ సభ్యులు అన్నదానం ఏర్పాటు చేశారు.

ఓఎన్‌జిఐఎస్ ఆధ్వర్యంలో ముమ్మరంగా ఆయిల్ ఇంధన సర్వే

రుద్రవరం, మే 16, ప్రభాతవార్త: మండల కేంద్రం రుద్రవరం, మండలంలోని పలు గ్రామాల్లో ముమ్మ రంగా ఆయిల్, పెట్రోల్ ఇంధన నిక్షేపాలను గుర్తించేం దుకు ఓఎన్‌జిఐఎస్ సంస్థ ఆధ్వర్యంలో పనులను చేపట్టారు. ఓఎన్‌జిఐఎస్ సర్వేచేస్తున్న సిబ్బంది మాట్లా డుతూ ఆయిల్, గ్యాస్, పెట్రోల్ ఇంధన సర్వేచేసిన వివరాలను ఢిల్లీకి పంపుతున్నామని వారు తెలిపారు. ఈ ఆయిల్ పె ట్రోల్, గ్యాస్ ఇంధన నిక్షేపాలు తమ గ్రామాల్లో ఉన్నట్లు తేలితే మేం ఎంతో పుణ్యం చేసుకున్నవారమని అయా గ్రామాల్లోని రైతులు ఆనందం వ్యక్తం చేస్తు ఓఎన్‌జిఐఎస్ సంస్థ చేపట్టిన ఈసర్వేలకు ఎటువంటి అటంకాలు లేకుండా చూసుకున్నారు. ఈనిక్షేపాలు మన ప్రాంతంలో పడితే మనప్రాంతం అభివృద్ధి చెంది మన భావి తరాలకు ఎంతో ఉపయోగపడతాయని అయా గ్రామాల రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

జిల్లా వ్యాప్తంగా అపరేషన్ వజ్రకార్డన్ అండ్‌సెర్చ్

నంద్యాల క్రైమ్, మే 16, ప్రభాతవార్త : నంద్యాలజిల్లా వ్యాప్తంగా నేరానలు ముందస్తు గద అరికట్టి ప్రజల్లో భద్రతా వాతావరణమును బలోపేతము చేయాలనే ఉద్దేశ్యంతో నంద్యాల జిల్లా పోలీఉలు శుక్రవారము తెల్లవారుజామున జిల్లా వ్యాప్తంగా అరేషన్ వజ్రపహార్ కార్యక్రమములో బాగంగా విస్తృత స్థాయాలో కార్డున్ అండ్ సెర్చ్ అపరేషన్ నిర్వహించారు. జిల్లా యస్‌పిసునీల్‌షెరాన్, అదేవాల మేరకు అన్ని సబ్‌డివిజన్‌అదికారులు పర్యవేక్షణలో తనకీలు చేట్టారు. నంద్యాల పట్టణంలోని 2 పోలీసుస్టేషన్ పరిదిలో విశ్వనగరు అత్మకూరు సబ్‌డివిజన్‌పరదిలో ముచ్చుమర్రి కొత్తపల్లె బ్రాహ్మణకొట్కూరు అల్లగ్డ టౌన్ పోలీసపు స్టేషన్ పరిదిలో డోన్ సబ్‌డివిజన్ పరిదిలో యన్ రాచర్ల తదతరప్రాంతాల్లో అ అపరేషన్ నిర్వహించారు.

బాధితా కుటుంబ సభ్యులను పరామర్శించిన వైసీపీ మండలాధ్యక్షులు

మంత్రాలయం, మే 16, ప్రభాతవార్త; మండలం లోని బసాపురం గ్రామంలో మాదిగ ఏలియా గుండెపోటుకు గురై శుక్రవారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న వైఎస్సార్సీపీ మండలా ధ్యక్షులు జి.భీమారెడ్డి ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు శనివారం గ్రామానికి చేరుకున్నారు. ఏలియా మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఏలియా మృతి బాధాకరమని వాపోయారు. బాధితా కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. అంత్యక్రియల ఖర్చులకు కుటుంబ సభ్యులకు రూ.5 వేలు అందించారు.

పాముకాటకు గురైన ఉపాధి కూలి రమణమ్మ

పాములపాడు, మే 16, ప్రభాతవార్త: పాములపాడు గ్రామానికి చెందిన గందివేముల రమణమ్మ ఉపాధి పనుల నిమిత్తం పాములపాడు గ్రామసమీపంలోని భవనాశి నదిలో పనులు చేస్తుండగా పాముకాటు వేసింది. విషయం తెలుసుకున్న ఎంపీడివో చంద్రశేఖర్, ఏపీవో జయంతిలు రమణమ్మను పరామర్శించి ఆమె ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం రమణమ్మ ఆరోగ్యం నిలకడగానే ఉందన్నారు. ఏదైనా చికిత్స అవసరమైతే తమ దృష్టికి తేవాలని కుటుంబ సభ్యులకు తెలిపారు. ఉపాధి శ్రామికులు పనుల వద్ద జాగ్రత్తలు పాటించాలని ఎంపీడివో తెలిపారు. ఈకార్యక్రమంలో ఈసీ గౌస్, టెక్నిల్ అసిస్టెంట్‌లు శ్రీకాంత్, ఫయాజ్, ఫీల్డ్ అసిస్టెంట్ లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం..!

కొత్తపల్లి, మే 16, ప్రభాతవార్త: ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని మండల వ్యవసాయ అధికారి అమీరున్నిసా బేగం అన్నారు. ఆమె శనివారం మండల పరిధిలోని గువ్వలకుంట్ల గ్రామంలో కార్య క్రమం నిర్వహించారు. మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించడానికి భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన భూమిని అందించానికి ప్రతిఒక్కరు సింగిల్‌యూజ్ ప్లాస్టిక్‌ను ఒక్కసారి వాడి పారేసే పూర్తిగా బహిస్కరించాలని గుడ్డ సంచులను ఉపయోగించడం, ప్లాస్టిక్ వ్యర్థాలను వేరుచేయడం వంటి చిన్న అలవాట్లతో ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిరా ్మణంలో భాగస్వాములు కావాలన్నారు. ఈకార్యక్రమంలో అయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

గుంటూరులో 23న పిఓడబ్ల్యూ రాష్ట్ర మహాసభలు

ఆదోని విద్య, మే 16, ప్రభాతవార్త : ఈనెల 23 24 తేదీలలోప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర మహాసభలు గుంటూరు నగరంలో జరుగుతాయని ఈ మహాసభలను జయప్రదం చేయాలని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జి మనీ తెలిపారుమహిళా ఉద్యమాలకు స్పష్టమైన రాజకీయ దృక్పధాన్ని గత ఐదు దశాబ్దాల క్రితమేప్రగతిశీల మహిళా సంఘం హైదరాబాదులో 1974 నా పురుడు పోసుకుందని అప్పటినుండి సమాజంలో మహిళల హక్కుల కోసం వీరోచిత పోరాటాలు చేస్తూ స్త్రీ పురుష సమానత్వం కోసం సమాజంలో మార్పు కోసం పోరాడుతూ అనేకమంది మహిళా నాయకులను సంఘం కోల్పోయిందనిఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో 12 జిల్లాల్లో పిఓడబ్ల్యూ సంఘం బలంగా ఉందని మరింతగా పోరాటాల వైపు మహిళలను యువతనుఉద్యమంలో పాల్గొనేటట్లు ప్రేరణ ఇస్తూ గుంటూరులో రాష్ట్ర మహాసభలు జరుపుకుంటామని ఆమె తెలిపారుఆదోనిలో జరిగిన ఈ సమావేశంలోఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి జి వెంకప్ప జిల్లా నాయకులు నరసన్న ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి కే ప్రసాద్ జిల్లా నాయకులు మల్లికార్జునతదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహితంగా ఆంధ్రప్రదేశ్

ఆదోని, మే 16, ప్రభాతవార్త : ప్లాస్టిక్ రహితంగా ఆంధ్రప్రదేశ్ ను చేద్దామని మున్సిపల్ కమిషనర్ నహీం అహ్మద్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా మే2026 నెల మన లక్ష్యం ప్లాస్టిక్ రహిత ఆంధ్ర ప్రదేశ్ అనే థీమ్ తో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ నహి మహమ్మద్ మరియు మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ డా"సందీప్ కుమార్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కమీషనర్ ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను, పర్యావరణానికి ప్లాస్టిక్ భూతం ఏ విధంగా నష్టం కలిగిస్తుందో తెలియజేశారు. కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ కవర్లకు బదులుగా బట్ట సంచులనే వినియోగించాలని, పట్టణ వ్యాపారస్తులు ప్లాస్టిక్ ఫ్రీ ఆదోని పురపాలక సంఘం నకు సహకరించాలనికోరారు. పర్యావరణాన్ని కాపాడడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, చెట్లను నాటాలని వారు కోరారు.ఈ కార్యక్రమం లో హాజరు అయిన సిబ్బంది చేత స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఆఫీసు సిబ్బంది, సచివాలయ సిబ్బంది,మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలి

డోన్, మే 16, ప్రభాతవార్త : పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి నక్కి శ్రీకాంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు శనివారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆటోలకు తాళ్ల కట్టి లాగుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 5 రాష్ట్రాలు ఎన్నికలకు ముందు ఈ దేశంలో ఎటువంటివంటి ధరలు పెంచనని చెప్పి అవసరమైన చమరు నిలువలు పుష్కలంగా మన దేశంలో ఉన్నాయని నమ్మ పలికి ప్రచారం చేసిన ప్రధానమంత్రి అయిదు రాష్ట్రాలు ఎన్నికలు తర్వాత దేశంలోని రాష్ట్రంలోని చిరు వ్యాపారుల పేద ప్రజల పొట్ట కొట్టే విధంగా గ్యాస్ ధరలు పెంచి ప్రజలను మోసం చేశారని విమర్శించారు భారతదేశాన్ని చమరు సంక్షోభం నుండి రష్యా దేశం ముందుకు వస్తే అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ డోనాల్డ్ ట్రంప్ చేతిలో రిమోట్ కంట్రోల్ గా తయారై చమురు సంక్షోభానికి కారణం అవుతూ పెట్రోల్ డీజిల్ ధరలను పెంచి మరోసారి ప్రజలను మోసం చేయడానికి పొదుపు జపం చేస్తున్నాడని విమర్శించారు ఒకవైపు ప్రజల ఆదాయం తగ్గిపోతుండగా మరోవైపు ధరల భారంతో ప్రభుత్వాలు ప్రజలను నలిపిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పన్నుల పేరుతో ప్రజల జేబులు ఖాళీ చేస్తున్నాయని ఆరోపించారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల సమస్యల గుర్తించుకొని పెంచిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. నాగ మద్దయ్య చిన్న రెహమాన్ షమీం బేగం నక్కి హరి శేఖర్ మద్దిలేటి శ్రీనివాసులు గోపాల్ సుధాకర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బాస్కెట్‌బాల్ క్రీడాకారులకు దుస్తుల పంపిణీ..

కర్నూలు స్పోర్ట్స్, మే 16, ప్రభాతవార్త : స్థానిక అవుట్‌డోర్ స్టేడియంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపికైన కర్నూలు జిల్లా బాలబాలికల జట్లకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి నాయకులు గౌతమ్ రెడ్డి, ఏపీఎస్పీ సెకండ్ బెటాలియన్ డీఎస్పీ భాషా, కర్నూలు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ డిఎస్‌డిఓ భూపతి, ఆర్థోపెడిక్ వైద్యులు డా. సిద్ధార్థ రెడ్డి హాజరయ్యారు.ముఖ్య అతిథులు మాట్లాడుతూ, "ఈ నెల 17 నుంచి 20 వరకు చిత్తూరు జిల్లా మదనపల్లెలో జరిగే సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీల్లో మన జిల్లా టీమ్ పాల్గొంటోంది. క్రీడాకారులు చదువుతో పాటు క్రీడల్లో రాణించి, రానున్న రోజుల్లో అత్యుత్తమ స్థానాల్లో నిలిచి కర్నూలు జిల్లా పేరును నిలపాలి" అని ఆకాంక్షించారు. టిడిపి యువ నేత గౌతమ్ రెడ్డి దాదాపుగా సంవత్సరం పాటుగా బాస్కెట్బాల్ క్రీడా సంఘానికి అలాగే క్రీడాకారులకు ఆర్థికంగానూ విద్యార్థులకు క్రీడాకారులకు రవాణా ఖర్చులు క్రీడా పరికరాలు బాల్స్ అన్ని టిడిపి నేత గౌతమ్ రెడ్డి సహాయం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో బాస్కెట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి దాదాభాషా, జాయింట్ సెక్రెటరీ మురళి, సీనియర్ క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు మూస్తఫీర్, శిరీష, గీతా, ప్రతాప్, సాబీర్, మధు తదితరులు పాల్గొన్నారు.

కోతులబావి ఆంజనేయస్వామి దేవాలయ స్థల సమస్య పరిష్కరించాలి..

: ఆలయ కమిటీ మున్సిపల్ కమిషనర్, పాలకుల తీరుపై ఆగ్రహం..

ఎమ్మిగనూరు టౌన్, మే 16, ప్రభాతవార్త: ఎమ్మిగనూరు పట్టణములోని కోతులబావి భక్తాంజనేయ స్వామి దేవాలయం స్థల సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం దేవాలయం వద్ద మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు నాగేశప్ప మాట్లాడుతూ దేవాలయ కమిటీలో ఉన్న హిందువులు ఎవ్వరూ ఎమ్మెల్యేకు వ్యతిరేకులు కాదని, దేవాలయం ఎదుట ఏర్పాటు చేసిన మండపాన్ని తొలగించి ఆ స్థలాన్ని ఆలయానికి కేటాయించాలని కోరారు. ఆలయ కమిటీ ఉపాధ్యక్షుడు మధుబాబు మాట్లాడుతూ దేవాలయం అభివృద్ధికి అవసరమైన సహకారం అందించాలని, భక్తుల మనోభావాలను గౌరవించి స్థల సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.కమిటీ సభ్యుడు దయాసాగర్ మాట్లాడుతూ మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో తీర్మానం జరిగినప్పటికీ ఆలయం సమీపంలోని అడ్డంకులను తొలగించలేదని మున్సిపల్ అధికారులపై విమర్శలు గుప్పించారు. ఈ సమస్యను మంత్రి నారా లోకేష్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. వారు సమస్య పరిష్కారానికి సానుకూలంగా స్పందించారని చెప్పారు. ప్రధాన కార్యదర్శి వడ్డే ఉరుకుందు మాట్లాడుతూ ఆలయంలో జరుగుతున్న కార్యక్రమాలకు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరవుతున్నప్పటికీ ప్రజాప్రతినిధులు ఆలయ సమస్యపై స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రధాన కార్యదర్శి మాల సత్య మాట్లాడుతూ పట్టణంలోని పలు ప్రజా సమస్యలపై మున్సిపల్ అధికారులు దృష్టి సారించాలని కోరారు. ఈ సమావేశంలో ఆలయ కమిటీ సభ్యులు, హిందూ బంధువులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణపై.. ప్రత్యేక చర్యలు

(మొదటి పేజీ తరువాయి) : పాట్‌హోల్ ఫ్రీ రోడ్లుతో అభివృద్ది చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. బోర్‌వెల్స్ డిపెనింగ్ ఫ్లషింగ్ పనులు చేపడుతున్నామని, పాణ్యం నియోజకవర్గంలోని కొన్ని వార్డులకు ప్రత్యామ్నాయ దినాల్లో మాత్రమే నీరు సరఫరా అవుతుందని ఆ సమస్య పరిష్కారానికి అమృత్ 2.0 పథకం కింద 30 ఎమ్‌ఎల్‌డి వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కరూ ్నలు మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు, కర్నూలు ఇంచార్జ్ ఆర్డీవో అనురాధ, మార్కెటింగ్ ఏడి నారాయణమూర్తి, కల్లూరు తహశీల్దార్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తిలో మెగా కార్డన్ డే వాహన తనిఖీలు..

: రికార్డులు లేని వాహనాలకు జరిమానా...

వెల్దుర్తి, మే 16, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని జిల్లాల పోలీస్ సబ్ డివిజన్లు గౌరవ ఏపీ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈగల్ చీఫ్ ఆకే రవికృష్ణ ఐపీఎస్ ., ఐజి పి పర్యవేక్షణలో, కర్నూల్ డిఐజి కోయ ప్రవీణ్ ఐ.పి.ఎస్ ఉత్తర్వుల మేరకు, డిఐజి విక్రాంత్ పాటిల్,ఐ.పి.యస్,కర్నూలు జిల్లా ఎస్పీ ఆద్వర్యములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదకద్రవ్యాల నియంత్రణకు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం ఆపరేషన్ వజ్రప్రహార్ లో భాగంగా, రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలోని పోలీసు సబ్ డివిజన్‌లలో మెగా కార్డన్ సెర్చ్ ఆపరేషన్ విస్తృతంగా నిర్వహించబడింది. రాష్ట్రవ్యాప్తంగా మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా మరియు సంబంధిత నేరాలను అరికట్టడమే లక్ష్యంగా ఈ ప్రత్యేక తనిఖీలు చేపట్టబడ్డాయి.ఈ మెగా కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్‌ను పత్తికొండ సబ్ డివిజన్ లో దీశి శ్రీ తీ వెంకట రామయ్య గారి ఆధ్వర్యంలో వెల్దుర్తి పట్టణంలో శనివారం ఉదయం నిర్వహించారు. పోలీసు అధికారులు, సిబ్బంది, స్పెషల్ టీమ్‌లు కలిసి గుర్తించిన హాట్‌స్పాట్ ప్రాంతాలలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ కార్డన్ సెర్చ్ ఆపరేషన్‌లో భాగంగా పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించి ప్రజల వివరాలు, వాహనాల వివరాలు మరియు అనుమానాస్పద వ్యక్తులపై పరిశీలన చేపట్టారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా: 51 వాహనాలను తనిఖీ చేశారు సరైన పత్రాలు లేని 6 వాహనాలను గుర్తించారు వాహనాలను సీజ్ చేశారు. అదేవిధంగా వాహన తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులుఏపీ 21క్యూ 2464 బైక్ పై సారాయి తెసుకొని వస్తూండగా పట్టుకున్నాము. పట్టణంలోని ఐజి నగర్ కు చెందిన బోయ కృష్ణ వద్ద నుండి 28 సారాయి పాకెట్స్, రెండవ వ్యక్తి పేరు బోయ కుంతి నాగన్న వద్ద నుండి 14 సారాయి పాకెట్స్ పట్టుకొని కేసు నమోదు చేయడమయినది. రౌడీ షీటర్లు మరియు సస్పెక్ట్ షీట్లు ఉన్న వ్యక్తులను స్పాట్ లో పిలిపించి వారికి కౌన్సెలింగ్ నిర్వహించి వారికీ సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు.ఈ సందర్భంగా పోలీసు అధికారులు ప్రజలకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక మరియు చట్టపరమైన దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించారు. గంజాయి ఇతర మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందన్నారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి,ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే ఏపీ ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చే వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసు అధికారులు, సిబ్బంది మరియు ప్రజలతో కలిసి ఆపరేషన్ వజ్రప్రహార్ ప్రతిజ్ఞ నిర్వహించి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రతిజ్ఞ చేశారు. సమాజాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడంలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదకద్రవ్యాల వ్యాప్తిని పూర్తిగా అరికట్టే దిశగా ఆపరేషన్ వజ్రప్రహార్ కింద ఇలాంటి ప్రత్యేక చర్యలు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు తెలిపారు. ప్రజల సహకారంతో డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి సర్కిల్ దేవనకొండ సిఐలు యుగంధర్,వేణుగోపాల్, వెల్దుర్తి కృష్ణగిరి ఎస్సైలు నరేష్, కృష్ణమూర్తి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెంచిన పెట్రోల్, డీజిల్, ధరలను తగ్గించాలి.

: సీపీఐ డిమాండ్

ఎమ్మిగనూరు రూరల్, మే 16, ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, వాణిజ్య గ్యాస్, సిఎన్‌జి గ్యాస్ ధరలను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఎమ్మిగనూరు పట్టణ సమితి ఆధ్వర్యంలో ఎంజి పెట్రోల్ బంక్ ఓం శాంతి సర్కిల్ లో అంబులెన్స్ ను లాగుతూ నిరసన వ్యక్తం చేశారు.శనివారం ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ కార్యదర్శి జి రంగన్న,సిపిఐ సీనియర్ నాయకులు భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ ముగిసిన వెంటనే నరేంద్రమోడీ ప్రభుత్వం దేశ ప్రజలకు పెట్రో ధరల భారం కానుకగా ఇచ్చిందనీ ప్రతిసారీ ఎన్నికలకు ముందు ఒక మాట, ముగియగానే మరో మాట చెప్పడం అలవాటుగా మారిందని అన్నారు.ఏపీలో పెట్రోల్‌పై రూ.3.29లు, డీజిల్‌పై రూ.3.14లు, సిఎన్‌జి గ్యాస్ కిలో ధరపై రూ.2లు పెంచి నిత్యవసర వస్తువుల ధరలతోసహా పలు వస్తువుల ఆకాశాన్నంటుతాయి. అప్పులు చేసి పంటలు సాగుచేస్తున్న రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉన్నదని రెక్కాడితేగాని డొక్కాడని పేద ప్రజల పరిస్థితి మరింత దయనీయంగా మారింది .ప్రజల ఆదాయం పెరగకుండా, ఖర్చు విపరీతంగా పెంచడం చాలా బాధాకరం అని అన్నారు.,తక్షణమే పెంచిన పెట్రోల్, డీజిల్, సిఎన్‌జి గ్యాస్ ధరలను ఉపసంహరించాలని లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కొనసాగిస్తామని వారు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు సమీవుల్లా, రాజీవ్, బజారి,దాదావలి,మాలిక్, మల్లికార్జున గౌడ్,తిమ్మ గురుడు,విజయేంద్ర,ఖాజా, నరసింహులు, ఇస్మాయిల్, వీరాంజిగౌడ్, రఫీక్, ఆంజనేయ, మహేంద్ర, హుస్సేన్,అబ్దుల్,గోపాల్, శ్రీనివాసులు, వెంకటేష్, ప్రభు, నరసప్ప, తదితరులు పాల్గొన్నారు.

కిషోరీ వికాసం కార్యక్రమంలో ఆరోగ్య అవగాహన సదస్సు



కౌతాళం, మే 16, ప్రభాతవార్త: కౌతాళం మండలం కామవరం గ్రామంలో నిర్వహించిన మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న వేసవి శిక్షణ కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం కౌతాళం మండలం కామవరం గ్రామంలో "కిషోరీ వికాసం" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లైంగిక పునరుత్పత్తి ఆరోగ్యం (ఎస్ ఆర్ హెచ్), హెచ్ఐవీ/ఎయిడ్స్, రక్తహీనత తదితర అంశాలపై కిషోర బాలికలకు అవగాహన కల్పించారు. శిక్షణలో వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, హెచ్ఐవీ వ్యాప్తి నివారణ చర్యలు, రక్తహీనత వల్ల కలిగే సమస్యలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం సీడీపీఓ రాజేశ్వరి, జిల్లా బాలల సంరక్షణ విభాగం సిబ్బంది గీతావాణి, సూపర్వైజర్లు చంద్రవంతి, ప్రసూన, ఏఎన్ఎంలు సరళమ్మ, ఎంఎల్‌హెచ్‌పీ షాహినా, అంగన్‌వాడీ టీచర్లు చిన్నమ్మ, విజయలక్ష్మి, వనిత, రాధమ్మ పాల్గొన్నారు.

చౌడేశ్వరి అమ్మవారి ఆలయ అభివృద్ధికి విరాళం

బనగానపల్లె, మే 16, ప్రభాతవార్త : మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థాన అభివృద్ధి కోసం అనంతపురం వాస్తవ్యులు బాల రాజగోపాల్ వారి ధర్మపత్ని సంధ్యారాణి మరియు వారి కుటుంబ సభ్యులు రూ.65,000లను విరాళంగా అందజేశారు. ఈ విరాళాన్ని ఆలయ డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ పి.వి. కుమార్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ పి.వి. నాగార్జున రెడ్డి సమక్షంలో ఆలయ అర్చక వేద పండితులకు అందించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు దాతలను ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు.



తేయాకు పై అవగాహన తప్పనిసరి

కర్నూలు, మే 16, ప్రభాతవార్త : ఇటీవల కాలంలో ప్రతి ఒక్కటి మార్కెట్లో కల్తీమయంగా మారిపోయింది. దీనిని దృష్టిలో ఉంచుకొని టాటా టి చక్ర గోల్డ్ జెమిని, టి నాణ్యత ప్రాముఖ్యత, కల్తీ లేదా కృత్రిమ రంగులు కలిపిన టీ పొడి వల్ల కలిగే ఆహార భద్రత ప్రమాణాల గురించి వినియోగదారులకు అవగాహన కార్య క్రమాలు ప్రారంభించిందని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అస్సాంలోని బ్రహ్మపుత్ర నది పచ్చని లోయల నుండి సేకరించిన అత్యుత్తమ దయాకులతో రూపొందించిన ప్రీమియం మిశ్రమానికి ప్రసిద్ధి చెందింది తమ టీ ఆకు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అత్యంత విశ్వసనీయమైన, ఎక్కువమంది ఇష్టపడే తేయాకు బ్రాండ్ అయిన టాటా టి చక్ర గోల్డ్ జెమిని నిలుస్తుందని వెల్లడించారు. కల్తీ ఆనవాళ్లను గుర్తించడానికి సాధారణంగా సూచించబడే ఒక సరళమైన పద్ధతి ఖీ చల్లని నీటి పరీక్షఖీ ను ప్రధాన అంశంగా చేసు కొని ఇంటింటికి వెళ్లి నిర్వహించిన అవగాహన ప్రచారం ద్వారా 30 వేలకు పైగా కుటుంబాలకు చేరువ అయిందని తెలపడానికి తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా టీ స్వచ్ఛత పై అవగాహన పెంపొందించడం, వినియోగదారుల కోసం మరింత సురక్షితమైన, పారదర్శకమైన టీ పర్యావరణ వ్యవస్థకు మద్దతు ఇవ్వడం తమ బ్రాండ్ లక్ష్యంగా పెట్టుకుందని వారు స్పష్టం చేశారు.

కోడుమూరు ప్రజల దాహార్తికై హంద్రీ నదికి జీడీపీ నీటి విడుదల

- టీడీపీ నేతల జోక్యంతో అధికార వర్గాల్లో కదలికలు - హర్షించిన ప్రజలు

కోడుమూరు, మే 16, ప్రభాతవార్త : కోడుమూరు మేజర్ గ్రామ పంచాయతీ ప్రజలకు తలెత్తిన మంచి నీటి ఇబ్బందులతో అల్లాడిపోతు న్నారు. పట్టణంలో ఉన న అన్ని మంచి నీటి పథకాల ద్వారా ప్రతి రోజు అందించే నీటి సరఫరా ఎక్కడికక్కడే నిల్చిపోయ్యాయి. దీంతో ప్రజలు తాగు నీటి కోసం పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. పట్టణంలో ఉన్న అన్ని మంచి నీటి పథకాలకు హంద్రీ నది నుంచే నీటి సరఫరా చేయాల్సి న పరిస్థితులు ఉన్నాయి. ప్రస్తుతం రోజు రోజుకు తీవ్రమవుతున్న ఎండలకు హంద్రీ నీదిలో నీటి వనరులు పూర్తిగా ఇంకి పోవడంతో మంచి నీటి పథకాలు మోరాయిస్తున్నాయి. దీంతో పట్టణ ప్రజలకు వారానికి ఒక రోజు కూడా తాగు నీటిని అందించలేని పరిస్థితులు ఏర్పడడంతో స్థానిక ప్రజలకు తాగు నీటి కోసం అల్లాడిపోతున్నారు. ఈ విషయంపై స్థానిక టీడీపీ నేతలు కోడుమూరు టీడీపీ ఇంచార్జు, కర్నూలు జిల్లా కెడిసిసి బ్యాంకు చైర్మన్ డి.విష్ణువర్దన్‌రెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరిల దృష్టికి తీసుకుపోయ్యారు. ఈ మేరకు వెంటనే స్పందిన నేతలు కోడుమూరు ప్రజల దాహార్తి సమస్యను పరిష్కరించేందుకు తక్షణమే గాజులదిన్నే ప్రాజెక్టు నుంచి హంద్రీ నదికి నీటి మళ్లింపు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి, జిల్లా నీటిపారుదుల అధికారి దృష్టికి తీసుకుపోయ్యారు. నేతల విజ్ఞప్తి మేరకు శనివారం ఉదయం కోడుమూరు నీటి పారుదుల అధికారులకు వెంటనే గాజులదిన్నే ప్రాజెక్టు నుంచి నీటి విడుదల చేయాలని ఆదేశాలు వచ్చాయి. ఈ మేరకు హుటా హుటిన తుంగభద్ర దిగువ కాలువ కోడుమూరు సబ్‌డివిజన్ డి.ఇ సుబ్బరాయుడు, జీడీపీ ఎ.ఇ ఆలిలు డ్యాం పరిధిలోని ఎడమ కాలువ నుంచి ప్రతి రోజు 40 క్యూసెక్కుల ప్రకారం అందించేందుకు నీటి విడుదల చేశారు. ఈ నీటిని సుద్దవాగు వంక ద్వారా కోడుమూరు హంద్రీ నదికి విడుదలకు రంగం సిద్దం చేయడంతో స్థానిక ప్రజలంతా హర్షిస్తున్నారు.

కోడుమూరు ప్రజల శ్రేయస్సే.. నేతల ధ్యేయం : కోడుమూరు నియోజకవర్గంలో ఎక్కడైన ప్రజలకు ఏ పాటి కష్టమొచ్చినా..సమస్యలు, ఇబ్బందులెంటి వైనా వచ్చినా వెంటనే మీకూ...మీ... మున్నామనే విషయం నేడు కోడుమూరు ప్రజలకు తలెత్తిన మంచి నీటి ఇబ్బందులపై వెంటనే స్పందించి అధికార వర్గాలల్లో కదిలికలు తేవడం ఇందుకు నిదర్శనంగా బావించ వచ్చు. ఈ మేరకు స్థానిక టీడీపీ నాయకులు స్థానిక టీడీపీ కార్యాలయంలో ప్రత్యేక పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. జీడీపీ సబ్‌డివిజన్ ఆయకట్టుదారుల సంఘం అధ్యక్షులు కె.యి మల్లికార్జునగౌడ్, బి.గోపాల్ నాయుడు, బి.గంగాధర్ నాయుడు, ఎల్లప్ప నాయుడులు మాట్లాడారు. పట్టణంలో వారానికి ఒక సారి కూడా ప్రజలకు మంచి నీటి సరఫరాల్లేక అల్లాడి పోతున్నారన్నారు. ఇలాంటి ఇబ్బందులతో అల్లాడి పోతున్న ప్రజల విషయంపై తామంతా తమ నేతల దృష్టికి తీసుకుపోయ్యామ న్నారు. ఈ విషయంపై వెంటనే స్పందించి జీడీపీ నుంచి కోడుమూరు హంద్రీ నదికి నీటి విడుదల చేయించడపై తామంతా జిల్లా కలెక్టర్‌కు, నీటి పారుదల అధికారులకు టీడీపీ నేత డి.విష్ణువర్దన రెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అంతే గాక త్వరలో కోడుమూరు ప్రజల శాస్వత మంచి నీటి ఎద్దడి పరిష్కారానికి కూడా చర్యలు తీసుకుంటు న్నట్లు వెల్లడించారు. స్థానిక టీడీపీ నాయకులు బలరామ్, నీహార్, రవి తదితరులు పాల్గొన్నారు.

పెంచిన చమురు ధరలకు నిరసనగా సిపిఐ ఆందోళన

కోడుమూరు, మే 16, ప్రభాతవార్త : పెంచిన చమురు, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని కోరుతూ శనివారం స్థానిక సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపట్టారు. ఈ మేరకు శనివారం స్థానిక కోట్ల సర్కిల్ దగ్గర నిర్వహించిన నిరసన కార్యక్రమ సందర్భంగా స్థానిక సిపిఐ నాయకులు కేంద్ర వైఖరి విధానాలను తీవ్ర స్థాయి ఎండగట్టారు. అంతే గాక ప్రభుత్వ వైపల్యాలపై పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు ప్రసంగించారు. భారత ప్రధాని నరేంద్రమోడీ ఇప్పటికే మూడు పర్యాయ్యాలుగా పాలన సాగించినా దేశంలో ఆర్థిక సంక్షోభంతో అన్ని రంగాలను పెద్ద ఎత్తున దెబ్బతీసారని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పని తీరు వల్ల నేడు నిత్యావసర సరుకుల ధరలు ఆకాశనంటాయన్నారు. అంతే గాక దేశంలో రైతాంగ పరిస్థితులు కూడా భారీ ఎత్తున దెబ్బతీసిందన్నారు. పరిశ్రమ రంగాలు పరిస్థితి కూడా ఆగమ్యగోచరంగా తయారయ్యాయన్నారు. బిజెపి పాలన అంతా భారీ పెట్టదారులకే పనులు చేస్తున్నారని, కార్మిక రంగాలను గాలికొదిలేసిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిపిఐ నాయకులు బి.క్రిష్ణ, బి.రాజు, దూళ్ల భాస్కర్, మాధవస్వామి, కరెంటు రామాంజినేయులు, మధు, ఆచారి, మాభాష, సుంకన్న, శివశంకర్, శివుడు, బాజారి, భాష తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిస్కారానికి అదికారులు కృషి చేయాలి

: అనుపత్రికి తనికీ డాక్టర్లపై ఆగ్రహము

కోవెలకుంట్ల, మే 16, ప్రభాతవార్త : ప్రజలు ఇచ్చిన సమస్యల పరిష్కారమునకు అదికారులు వెంటనే స్పందించలని రాష్ట్ర రోడ్డు భవనాలు, పెటుబడులు, మౌళిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి అదికారులకు అదేశాలు జారీ చేశారు శనివారము సంజామల మండల కేంద్రము లో స్వచ్చంద్రా స్వర్ణాంద్రా కార్యక్రమం అనంతరము అయన అక్కడే ప్రజా దర్బారు నిర్వహించారు. ప్రజలనుండి వచ్చిన వినతునలు సావదానము వింటూ అర్జిలను స్వీకరిస్తు వాటిని యుద్ద ప్రాతిపదిక పరిస్కరించాలని అదేశించారు. గ్రామాల్లో క్షేత్రస్థాయిలో మౌళిక సదుపాయలకల్పన పించనుల తాగునీరు వంటి సమస్యలకు త్వరలో పరిస్కారముచూపిస్తామని మంత్రిహామీఇచ్చారు. గ్రామాల్లో తాగునీటి ఎద్దడికి అస్కారము లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన సంబందిత అదికారులరు మంత్రి అదేశించారు. అనుపత్రిని అకస్మిక తనికీ వైద్యలపై అగ్రహముమండల కేంద్రమైన సంజామలలో ప్రభుత్వ అసుపత్రి మంత్రి బిసి జనార్దనరెడ్డి అకపస్మికంగా తనికీ చేశారు. స్వచ్చంద్రా స్వర్ణాంద్ర కార్యక్రమంలో బాగంగాశనివారముమండల కేంద్రమైన సంజామల్లో మంత్రి పాల్గొన్నారు. అనంతరము అక్కడున్న ప్రభుత్వం అసుపత్రికి అకస్మికంగా తనికీ చేశారు. అసుపత్రి పరిసరానలు వార్డులను ప్రత్యేకంగా పరిశీలించారు. అసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరము అసుపత్రిలో రోగుల వార్డులో అపరిశుబ్రంగా చెత్త పేరుకు పోవడముపై అగ్రహం వ్యకనతం చేశారు. ఈసందర్బముగా స్వయంగా చెత్తను తొలగించి పరిశుబ్రతకు ప్రాదాన్య చాటారు. అనారోగ్యము బారీన పడిన ప్రజలు అర్యోగము కోపసం వచ్చేఅసుపత్రులను మరింత పరిశుబ్రంగా ఉంచాలని సంబందిత అదికారులంకు సూచించారు.

నెహ్రూనగర్‌లో కార్డన్ సెర్చ్ ఆపరేషన్

పగిడ్యాల, మే 16, ప్రభాతవార్త : పగిడ్యాల మండలం నెహ్రూనగర్‌లో శనివారం తెల్లవారు ఝామున ముచ్చుమర్రి ఎస్ఐ నరేంద్ర ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ ఆపరరేషన్ నిర్వహించారు. నెహ్రూనగర్ గ్రామంలో అనుమానితుల ఇంళ్లల్లో సోదాలు చేశారు. కోదండ రాముడు వద్ద నుండి 20మధ్యం క్వాటర్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. అదేవిధంగా రికార్డులు లేని 7 మోటర్ సైకిళ్లను స్వాధీనం చేసుకుని ఎంవి చలాన్లు విధించారు. గ్రామంలో ప్రజలకు సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు బాల్య వివాహాలు మహిళల రక్షణ హక్కులు శక్తియాప్, డయల్ 100-112 సేవలు రోడ్డు భద్రతా నియమాలు, హెల్మెట్ ధరించే ప్రాముఖ్యత తదితర అంశాలపై ముచ్చుమర్రి ఎస్ఐ నరేంద్ర ప్రజలకు అవగాహన కల్పించారు. పోలీస్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

పగిడ్యాల మండలం ప్లాస్టిక్ రహితంగా మార్చడానికి ప్రజలు సహకరించాలి

పగిడ్యాల, మే 16, ప్రభాతవార్త : పగిడ్యాల మండలం ప్లాస్టిక్ రహితంగా మార్చడానికి ప్రజలు సహకరించాలనీ ఆత్మకూరు డిడిఒ అన్వరాబేగం అన్నారు. మండల కేంద్రమైన పగిడ్యాలలో మే నెల థీమ్ "ప్లాస్టిక్ రహిత రాష్ట్రం "లో భాగంగా 3వ శనివారం స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించారు. ఆత్మకూరు డిడిఒ అన్వరాబేగం ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలను గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా సింగిల్ యాజ్ (ఏకకాల) ప్లాస్టిక్ పూర్తిగా నిషేధించాలని ప్రతి ఒక్కరు జూట్ లేదా బట్టలసంచులను వాడాలనీ పిలుపు నిచ్చారు. మండల పరిధిలోని వీధులు ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలను శుభ్రంచేసి, ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించారు. రాబోయే రోజులలో పగిడ్యాల మండలం ప్లాస్టిక్ రహితం గామార్చడానికి ప్రజలందరూ సహకరించాలనీ కోరారు. ఎంపిడిఓ సుమిత్రమ్మ, డిప్యూటీ ఎంపిడిఓ అబ్బుర్ రహీం, ఎంఈఓ పి.సుభాన్, మండల వ్యవసాయఅధికారి మురళీధర్ ఎఓ నాగేంద్రకుమార్ పాల్గొన్నారు.

ఆలయంలోకి ప్రవేశం కల్పించిన ప్రభుత్వ అధికారులు

పత్తికొండ, మే 16, ప్రభాతవార్త: పత్తికొండ మండల పరిదిలోని జూటూరు గ్రామంలో ఎట్టకేలకు దళితులను దేవాలయంలోకి అనుమతి కల్పించారు. శనివారం డియస్పీ వెంకటరమణయ్య, ఆర్డీవో ఓబులేష్, తహసిల్దార్ హుస్సేన్‌బాష దళితులకు రాజ్యాంగం ప్రకారం దేవాలయాల్లోకి ప్రవేశించడానికి శ్రీఆంజనేయస్వామి భక్తులను తమ మొక్కులను తీర్చుకొని అర్చనలు చేశారు. ఆలయ ప్రవేశానికి కల్పించిన ప్రభుత్వ అధికారులు గ్రామంలో అవగాహన కల్పించారు. దళితుల కొరకు అదికార యంత్రాంగం దగ్గర ఉండి దళితులు తమ మొక్కుబడులను తీర్చుకునేంత వరకు గట్టి భంధోబస్తు నిర్వహించారు.

ఉపాధి కూలీలకు రోజువారి కూలీ రూ.600 చెల్లించాలి

మిడుతూరు, మే 16, ప్రభాతవార్త: ఉపాధి హామీ పథకం కూలీలకు రోజువారి కూలీ రూ.600లు చెల్లించాలని అలాగే పెండింగ్‌లో ఉన్న వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని సిపిఐ(ఎం.ఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని గుడిపాడు గ్రామంలో కుందునదిలో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించి కూలీలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతు ఎండలు విపరీతంగా ఉనాన్నయని పనులు జరిగే చోట కనీస వసతులు కూడా ఏర్పాటు చేయలేదని, కనీస వసతులు ఏర్పాట్లు చేయాలన్నారు. కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నదని ఆయన ఆరోపించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి కూలీల సమస్యలు వెంటనే పరిష్కారించాలని లేని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామని ఆయన తెలిపారు. ఉపాధి కూలీలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

చెత్త రహిత గ్రామాలుగా తీర్చిదిద్దుతాం

ఆస్పరి, మే 16, ప్రభాతవార్త: మేజర్ గ్రామ పంచాయితీ అయిన ఆస్పరిని చెత్త రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని మాజీ సోసైటి డైరెక్టర్ కృష్ణయాదవ్ అన్నారు. శనివారం డిప్యూటి తహసీల్దార్ ఉదయభాను ఆధ్వర్యంలో స్వచాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సచివాలయం నుండి బస్టాండు మీదుగా గాంధీ పార్కు వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం వారు మాట్లాడుతు ప్రతి గ్రామ పంచాయితీ నందు ప్రభుత్వ ఆదేశాల మేరకు చెత్త రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలనే ఉద్దేశ్యంతోనే ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు వారు తెలిపారు. పంచాయితీ కార్యదర్శి విజయరాజు, సోసైటి డైరెక్టర్ కె.సంజన్న, నాయకులు రామలింగప్ప, తిమ్మన్న, తెలుగు యువత మండల కన్వీనర్ యాగంటి రాఘవేంద్ర, మేకల రంగనాథ్, తాయన్న పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

గడివేముల, మే 16, ప్రభాతవార్త; పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని మండల స్పెషల్ ఆఫీసర్ మహబూబ్‌బాషా పేర్కొన్నారు. మండలకేంద్రమైన గడివేములలో శనివారం మండల స్పెషల్ ఆఫీసర్ మహబూబ్‌బాషా ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర-స్వచ్చాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. మండల పరిపాలనాధికారి చంద్రశేఖర్, తహసీల్దార్ వెంకటరమణ, మండల స్థాయి అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో ఫిజియోథెరపీ గురించి మెడికల్ క్యాంపు నిర్వహించారు. క్యాంపులో డాక్టర్ బి.రమేష్, ఎస్.సంతోష్‌కుమార్ ఫిజియోథెరపీపై మండలంలోని ఉద్యోగస్తులకు, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు హాజరయ్యారు. పలు సూచనలు తెలియజేశారు. మండల స్పెషల్ ఆఫీసర్ మహబూబ్‌బాషా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎప్పటిప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలపై డ్రైనేజీ, మరుగుదొడ్లు, తాగునీటి సమస్యలను పరిష్కరించాలన్నారు. విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

పెంచిన పెట్రోల్, డీజిల్, సీఎన్‌జీ గ్యాస్ ధరలను తగ్గించాలి



దేవనకొండ, మే 16, ప్రభాతవార్త; కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, సీఎన్‌జీ గ్యాస్ ధరలను తగ్గించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.మద్దిలేటిశెట్టి, సీపీఐ మండల కార్యదర్శి ఎం.నరసారావులు డిమాండ్ చేశారు. శనివారం సీపీఐ ఆధ్వర్యంలో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని కోరుతూ సీపీఐ కార్యాలయం నుంచి ఆటోలను తాళ్లతో లాగుతూ స్థానిక బస్టాండు వరకు ర్యాలీ నిర్వహించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన వెంటనే నరేంద్రమోడీ ప్రభుత్వం దేశ ప్రజలకు పెట్రో ధరల భారం కానుకగా ఇచ్చిందన్నారు. ప్రతిసారీ ఎన్నికలకు ముందు ఒక మాట, ఎన్నికలు ముగియగానే మరోమాట మోడీ ప్రభుత్వానికి పరిపాటిగా మారిందన్నారు. పెంచిన పెట్రోల్, డీజిల్, సీఎన్‌జీ గ్యాస్ ధరలతో అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. నిత్యావసర సరుకుల ధరలు, రవాణా చార్జీలు కూడా పెరిగే అవకాశం ఉందన్నారు. ఇప్పటికైనా పెంచిన ధరలను తగ్గించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, ప్రజా సంఘాల నాయకులు వై.శేఖర్, రవి, రామాంజనేయులు, కందప్ప, బాలాజీ, నరసింహులు, బజారి, భాస్కర్, వీరాంజనేయులు, శంకర్, ఆటో కార్మికులు రాజన్న, బాబు, అబ్దుల్లా, రషీద్, లక్ష్మన్నస్వామి, విజయ్, కోదండ తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

తుగ్గలి, మే 16, ప్రభాతవార్త: పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని తుగ్గలి ఎస్సై నరేష్, జొన్నగిరి ఎస్సై మల్లికార్జున అన్నారు. శనివారం స్వచ్ఛాంధ్ర..స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని పోలీసు స్టేషన్‌లో నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని వారు పిలుపు నిచ్చారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే వ్యాధులు ప్రభలకుండా ఆరోగ్యకరమైన సమాజం ఏర్పడుతుందన్నారు. ప్రతి ఒక్కరు తమ ఇళ్ళతో పాటు చుట్టుప్రక్కల పరిసరాలను కూడా స్వచ్ఛంధంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

విబిజి రాంజీ పథకాన్ని రద్దు చేయాలి

తుగ్గలి, మే 16, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన విబిజి రాంజీ పతకాన్ని వెంటనే రద్దు చేసి గతంలో ఉన్న జాతీయ ఉపాధి హామీ పథకాన్ని వెంటనే రద్దు చేసి గతంలో ఉన్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ కార్మీక సంఘం జిల్లా కార్యదర్శి నబిరసూల్ డిమాండ్ చేశారు. జాతీయ వ్యవసాయ కార్మీక సంఘాల పిలుపు మేరకు శనివారం రామలింగయ్య పల్లి గ్రామంలో రెండవ రోజు ఉపాధి కూలీల దగ్గరకు వెళ్లి విబిజి రాంజీ పథకం వల్ల కలిగే నష్టాలను, ఇబ్బందులను ఆయన కూలీలకు వివరించారు. ఆయన మాట్లాడుతు రెండు పూటల పోటో విధానాన్ని తీసివేయాలి, ఉపాది కూలీలలకు రోజువారి వేతనం రూ.600లు చెల్లించాలి, 200 రోజులు పని కల్పించాలి, గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు అండగా ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కొత్త విధానాలను తీసుకువస్తోందని ఆయన మండిపడ్డారు. సంఘం నాయకులు నబీసాహెబ్, సీనియర్ మేటి బి.రంగస్వామి, వెంకటరాముడు, నాగిరెడ్డి, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

పరిసరాల శుబ్రత మనందరి బాధ్యత

వెలుగోడు, మే 16, ప్రభాతవార్త: పరిసరాల శుభ్రత మనందరి బాధ్యత అని మండల ప్రత్యేక అధికారి హీరాలాల్ అన్నారు. శనివారం పట్టణంలో దాసరిపేటలోని సామూహిక వ్యక్తిగత మరుగుదొడ్ల దగ్గర స్వర్ణాంధ్ర..స్వచ్చాంధ్ర కార్యక్రమంలో భాగంగా వెలుగోడు దాసరిపేట ఈవో నరేంద్ర ఆధ్వర్యంలో సామూహిక వ్యక్తిగత మరుగుదొడ్ల వద్ద పరిసరాలను పరిశుభ్రం చేసి కాంప్లెక్స్ కు సున్నం వేశారు. అనంతరం ప్రత్యేక అధికారి హీరాలాల్, తహసిల్దార్ శ్రీనువాసులగౌడ్, ఎంపిడివో మధుసూధన్‌రెడ్డి, డిప్యూటి ఎంపిడివో మురహరి మాట్లాడుతు ఎవరి పరిసరాలను వారు శుభ్ర పరుచుకున్ననట్లు అయితే అంటూ వ్యాధులు , దోమలుచ, ఈగలు ప్రబలకుండా ఉంటాయన్నారు. అనంతరం అధికారులు గ్రామ పంచాయితీ, సచివాలయ సిబ్బంది, పారిశుద్య కార్మీకులు, ప్రజలు పాల్గొన్నారు.

బాధితా కుటుంబ సభ్యులకు జనసైనికులు ఆర్థిక సాయం

దేవనకొండ, మే 16, ప్రభాతవార్త; మండలకేంద్రమైన దేవనకొండలోని నగిరి కాలనీలో నివాసముంటున్న వాల్మీకి చిగిలి తిప్పన్న శనివారం ఉదయం అనారోగ్యంతో మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. నిరుపేద కుటుంబం కావడంతో స్పందించిన దేవనకొండ జనసేన పార్టీ నాయకులు, వీర మహిళ ఆలూరు వ్యవసాయ మార్కెట్‌యార్డు డైరెక్టర్ బి.సరోజ, ఎ.ఉచ్చీరప్ప, బి.రామాంజినేయులు, ఎం.పరమేష్ తదితరులు తిప్పన్న మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తిప్పన్న మృతిపట్ల సంతాపం తెలియజేశారు. బాధితా కుటుంబానికి రూ.8 వేలు ఆర్థిక సాయం అందించారు. బాధితా కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు.

పిల్లలను ప్రభుత్వ బడిలోనే చేర్పించండి

హోలహర్వి, మే 16, ప్రభాతవార్త; ఐదు సంవత్సరాల పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం మండలకేంద్రమైన హోలహర్విలో బడిబాట కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాహక్కు చట్టం ప్రకారం ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలను బడిలో చేర్పించి వారిని విద్యావంతులుగా తీర్చిదిద్దాలని కోరారు. ముఖ్యంగా పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. ప్రభుత్వం విద్యార్థులకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. తల్లికి వందనం ద్వారా 1వ తరగతి నుంచి పదో తరగతి వరకు విద్యార్థులకు రూ.15 వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, ఉచితంగా పాఠ్య పుస్తకాలు, యూనిఫాం ఇవ్వడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం అబ్దుల్ అజీజ్, రామకృష్ణారెడ్డి, యూసుఫ్, సీఆర్‌పీ ముక్కన్న తదితరులు పాల్గొన్నారు.

దేవరగట్టు మాళ మల్లేశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు

హొళగుంద, మే 16, ప్రభాతవార్త; మండల పరిధిలోని దేవరగట్టు మాళ మల్లేశ్వరస్వామి ఆలయంలో శనివారం అమావాస్య పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో మాళ మల్లేశ్వరస్వామి వారికి కుంకుమార్చన, జలాభిషేకం, పంచామృతాభిషేకం తదితర విశేష పూజలు నిర్వహించారు. ఆంధ్ర నుంచే గాక కర్ణాటక రాష్ట్రం నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. వచ్చిన భక్తులకు ఆలయంలో అన్నదానం ఏర్పాటు చేశరు.

పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని ధర్నా

ఆదోనిటౌన్ మే 16, ప్రభాతవార్త; కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, సీఎన్‌జీ గ్యాస్ ధరలను తగ్గించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.సుదర్శన్, పట్టణ సహాయ కార్యదర్శి రమేష్‌కుమార్, డీహెచ్‌పీఎస్ జిల్లా నాయకులు విజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. శనివారం సీపీఐ ఆధ్వర్యంలో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఆదోని పట్టణంలోని తిమ్మారెడ్డి బస్టాండు సర్కిల్ వద్ద ధర్నా చేపట్టారు. వారు మాట్లాడుతూ ఇటీవల ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన వెంటనే నరేంద్రమోడీ ప్రభుత్వం దేశ ప్రజలకు పెట్రో ధరల భారం కానుకగా ఇచ్చిందన్నారు. ప్రతిసారీ ఎన్నికలకు ముందు ఒక మాట, ఎన్నికలు ముగియగానే మరోమాట మోడీ ప్రభుత్వానికి పరిపాటిగా మారింద న్నారు. పెంచిన పెట్రోల్, డీజిల్, సీఎన్‌జీ గ్యాస్ ధరలతో అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నా రన్నారు. నిత్యావసర సరుకుల ధరలు, రవాణా చార్జీలు కూడా పెరిగే అవకాశం ఉందన్నారు. ఇప్పటికైనా పెంచిన ధరలను తగ్గించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి ఆందోళనలు చేపడతా మని హెచ్చరించారు. సీపీఐ, ప్రజా సంఘాల నాయకులు అంజిత్‌గౌడ్, కె.లింగ్స, వీరవరప్రసాద్, ఆది రామాంజనేయులు, పరశురామ్, ఉరుకుందు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల పరిశుభ్రతే టీడీపీ ఇన్‌చార్జి లక్ష్యం

హొళగుంద, మే 16, ప్రభాతవార్త; గ్రామాల పరిశుభ్రతే ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి లక్ష్యమని టీడీపీ నాయకులు ఎల్లార్తి డి.మల్లికార్జున, చిదానంద పేర్కొన్నారు. శనివారం మండలంలోని ఎల్లార్తి గ్రామంలో పైపులైన్ పరిశుభ్రత పనులను ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు చేపట్టారు. స్వర్ణాంధ్ర నవ్యాంధ్ర దిశగా అడుగులు వేసేలా టీడీపీ ఇన్‌చార్జి చర్యలు తీసుకుంటున్నారన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నారన్నారు. సమస్యలు ఏవైనా ఉంటే తమదృష్టికి ప్రజలు తీసుకురావాలని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

అపరేషన్ వజ్రపహర్ కార్డెన్ అండ్ సెర్చ్

- అక్రమ మద్యం స్వాధీనం

కొత్తపల్లి, మే 16, ప్రభాతవార్త: నంద్యాల జిల్లా వ్యాప్తంగా నేరాలను ముందస్తుగా అరికట్టి ప్రజల్లో భద్రతా వాతావరణాన్ని బలపరచాలన్న జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ అదేశాల మేరకు, డిఎస్పీ రామాంజినాయ్, సిఐ సురేష్‌కుమార్‌రెడ్డిల ఆధ్వర్యంలో శనివారం తెల్లవారు జామున కొత్తపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో అపరేషన్ వజ్రహార్‌లో భాగంగా విస్తృతంగా అపరేషన్ నిర్వహించినట్లు ఎస్ఐ ఆర్ జయశేఖర్ తెలిపారు. మాదకద్రవ్యాలు, నియత్రణ, ప్రజల భద్రత రక్షణే ధ్యేయంగా సాగిన ఈతనిఖీల్లో భాగంగా మండల పరిధిలోని ముసలమడుగు గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న మహిళ లక్ష్మీదేవి ఇంట్లో సోదాలు నిర్వహించి ఆమె వద్ద నుండి 22 క్వార్టర్ల మద్యం స్వాధీనం చేసుకొని కేసు నమోదుచేసినట్లు ఆయన పేర్కొన్నారు. దీంతో పాటు మండలంలోని పలు అనుమానస్పద ప్రదేశాల్లో తనిఖీలు చేపట్టామని రౌడీషిటర్లు, నేరచరిత్ర గలవారి ఇళ్ళల్లో సోదాలు నిర్వహించడంతో పాటు సరైన ధృవపత్రాలు లేని వాహనాలను స్వాధీనం చేసుకొని జరిమాన విధించినట్లు ఆయన వివరించారు. మాదక ద్రవ్యాల రవాణా విక్రయం లేదా వినియోగానికి పాల్పడిన చట్టవ్యతిరేక కార్యకలాపాలు సాగించిన కఠిన చర్యలు తప్పవని అలాంటి వారిపై నిరంతరం నిఘూ ఉంటుందన్నారు. ఈఆపరేషన్‌లో భాగంగా గ్రామస్తులతో సమావేశం నిర్వహించి సైబర్ భద్రత రోడ్డు ప్రమాదాల నివారణ గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు అవశ్యకత బాల్యవివాహాల నిర్మూలన, నూతన చట్టాలపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో సమస్యలుంటే చట్టాన్ని చేతిలోకి తీసుకోకుండా ముందుగా పోలీసుల దృష్టికి తీసుకెళ్లాలని ఎస్ఐ జయశేఖర్ కోరారు. ప్రజలు తమ పరిసరాల్లో అనుమానస్పందంగా తిరిగే వ్యక్తులను గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు 100, 112 టోల్ ఫ్రీ నంబర్లకు కాల్‌చేసి తక్షణసహాయం పొందవచ్చని ఎస్ఐ జయశేఖర్ విజ్ఞప్తి చేశారు.

అండగా నిలిచిన టీడీపీ ఇన్‌చార్జి సోదరులు

మంత్రాలయం, మే 16, ప్రభాతవార్త; గోడ కూలిన ప్రమాదంలో మృతిచెందిన టీడీపీ యువ కార్యకర్త కుటుంబానికి టీడీపీ ఇన్‌చార్జి సోదరులు అండగా నిలిచారు. మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి సోదరులు, మాధవరం మాజీ సర్పంచ్ రఘునాథ్‌రెడ్డిలు శనివారం మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తిమ్మాపురం గ్రామ టీడీపీ కార్యకర్త బోయ పరశురాముడు కుమారుడు ఉలిగప్ప మంత్రాలయంలో రోజువారి కూలీ పనులకు వెళ్లిన సమయంలో జరిగిన దుర్ఘటనలో గోడ కూలిపోవడంతో మృతిచెందాడన్నారు. ఎమ్మిగనూరు ఆసుపత్రికి చేరుకుని మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలియజేశారు. బాధితా కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చారు. నివాళులు అర్పించిన వారిలో గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ఆళ్లగడ్డ, మే 16, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్‌ను పరిశుభ్రంగా, పచ్చదనంతో ఆరోగ్యకరంగా మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వం స్వర్ణాంధ్ర, స్వచ్చంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుంది. గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని పచ్చదనంతో ఆరోగ్యకరంగా జీవించేందుకు మనందరం బాధ్యత వహించాలని ఆళ్లగడ్డ మండల ప్రత్యేక అధికారి శ్రీహరి గోపాల్, తహశీల్దార్ జ్యోతి రత్నకుమారి తెలిపారు. శనివారం ఆళ్లగడ్డ మండల పరిధిలోని ఆర్ కృష్ణాపురంలో స్వర్ణాంధ్ర, స్వచ్చంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలోని పురవీధులను శుభ్రం చేసి పొడిచెత్త, తడిచెత్తను వేరు చేసి ప్రత్యేక నిల్వ కేంద్రాల్లో వేశారు. అనంతరం గ్రామంలో వ్యక్తిగత శుభ్రతను పాటిస్తు పరిసరాలను శుభ్రంగా ఉంచుకునేందుకు పచ్చదనాన్ని పెంపొందించుకునేందుకు బాధ్యత వహిస్తానని ప్రతిజ్ఞ చేశారు. ఈకార్యక్రమంలో గ్రామ నాయకులు, మండల వ్యవసాయ అధికారి కిశోర్‌కుమార్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శి అబ్దుల్ అజీజ్ , సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ టీచర్, సిబ్బంది పాల్గొన్నారు.

పెంచిన పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలి

ఆస్పరి, మే 16, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోలు, డీజిల్, గ్యాస్, ధరలను వెంటనే తగ్గించాలని అని వ్యవసాయ కార్మీక సంఘం జిల్లా ఉపాధ్యాక్షుడు బాలకృష్ణ, సిఐటియు మండల కార్యదర్శి రామాంజనేయులు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రమైన ఆస్పరిలో సిఐటియు , సిపిఐ ఆధ్వర్యంలో వేరువేరుగా అంబేద్కర్ సర్కిల్‌లో రాస్తారోకో నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు పెంచిన పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలు పేద మద్య తరగతి ప్రజలకే కాకుండా వ్యవసాయ రైతులకు కార్మీకులకు తీవ్ర నష్టం కలుగుతుందన్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు వచ్చిన తరువాత ధరలు పెంచడం ఏమిటని, ఎన్నికల ఫలితాలు వారికి అనుకూలంగా వచ్చినప్పటికి ఈ విధంగా పేదలపై భారాలు మోపడం దారుణమన్నారు. అంబానిచ ఆదానీలకు బహుళ జాతా సంస్థలకు రూ.16 లక్షల కోట్లు రాయితీ ఇచ్చి పేదలపై పెనుభారం మోపడం మోడీ ఆలోచన విధానాలను వారు ఖండించారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదని తక్షణమే పెంచిన ధరలను ఉపసంహ్మారించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు చిన్న మల్లేష్, కుంభల రంగస్వామి, నాగరాజు, మల్లిబాష, ఉరుకుందప్ప, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

04 page 17_04 page 17.qxd 16-05-2026 PM 10:22 Page 1

తలసేమియా కేంద్రానికి.. టి.జి.వి గ్రూప్ భారీ విరాళం

రూ.1 కోటి విరాళం ప్రకటన - తొలి విడతగా రూ.25 లక్షల చెక్ అందజేత

కర్నూలు హాస్పిటల్ మే 16 ప్రభాతవార్త

కర్నూలు నగర అభివృద్ధికి తమ కుటుంబం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్ గుప్త పేర్కొన్నారు. శనివారం కర్నూలు బ్లడ్ బ్యాంక్ ఆవరణలో నిర్మించనున్న టి.జి. వెంకటేష్ భవన్ తలసేమియా కేంద్రానికి భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు పాల్గొని శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. మంత్రి టి.జి. భరత్ మాట్లాడుతూ మాజీ మంత్రి, మాజీ ఎంపీ టి.జి. వెంకటేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని తలసేమియా రోగుల సేవార్థం టి.జి.వి గ్రూప్ తరఫున రూ.1 కోటి విరాళం ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా తొలి విడతగా రూ.25 లక్షల చెక్కును రెడ్ క్రాస్ సొసైటీకి అందజేశారు. మూడు నెలల్లో భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని అధికారులను కోరిన మంత్రి, కర్నూలు సర్వజన ఆసుపత్రిని కార్పొరేట్ స్థాయి వైద్యసేవల కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ 20 పడకలతో ఏర్పాటు కానున్న ఈ తలసేమియా కేంద్రం ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల రోగులకు కూడా ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. అలాగే కర్నూలు క్యాన్సర్ ఆసుపత్రికి అవసరమైన "మైక్రోటామ్" పరికరం కొనుగోలు కోసం ఎంపీ నిధుల నుంచి రూ.9 లక్షలు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో డిఎంహెచ్వో డాక్టర్ కామేశ్వర ప్రసాద్, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ కేజీ గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కల్లూరు వార్డుల అభివృద్ధికి ప్రాధాన్యాత ఇవ్వాలి

- పాణ్యం ఎమె ల్యే గౌరు చరితారెడ్డి

కర్నూలు మున్సిపల్, మే 16, ప్రభాతవార్తః

నగర పరిధిలో ఉన్న కల్లూరు వార్డుల అభివృద్ధికి నగరపాలక అధికారులు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి సూచించారు. శనివారం స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలో నగరపాలక సమావేశ భవనంలో కమిషనర్ చల్లా ఓబులేసుతో కలిసి నగరపాలక సమావేశం నిర్వహించారు. కల్లూరు వార్డుల వారిగా జరుగుతున్న అభివృద్ధి పనులు, పెండింగ్ సమస్యలు, ప్రజల అవసరాలపై సమగ్రంగా చర్చించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వారు ల వారిగా కాకుండా జనాభా ప్రాతిపదికన నిధులు కెటాయించడం ద్వారా ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు సమర్థవంతంగా అందించవచ్చని పేర్కొన్నారు. 340 సి రహదారి విస్తరణ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని అదేశించారు. అలాగే చెక్‌పోస్టు నుండి సఫా కళాశాల వైపునకు నగరపాలక పరిధిలో డ్రైన్ నిర్మాణానికి తక్షణమే నిధులు కేటాయించాలని సూచించారు. తాగునీటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించి ప్రతిరోజు నీటి సరఫరా జరిగేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. కల్లూరు వార్డుల్లో అధికంగా సమస్య లు ఉన్నందున అధికారులు ప్రత్యేక దృష్టిసారించి ప్రజలకు మెరుగైన సదుపాయాలు అందించేందుకు కృషిచేయాలని ఎమ్మెల్యే స ్పష్టం చేశారు. సమావేశంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటి కమిషనర్ సతీష్‌కుమార్‌రెడ్డి, కార్యదర్శి నాగరాజు, మేనేజర్, ఆర్వో జునైద్, ఇంచార్జీ సిటి పా ్లనర్ వైవి వెంకటరమణ, ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్యధికారి డాక్టర్ ఎం రఘు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం నాయకులు

కౌతాళం, మే 16, ప్రభాతవార్త:

కౌతాళం మండల కేంద్రమై నఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి మూడవ శనివారం గ్రామాలు, మండలాల్లో నిర్వహిస్తున్న "స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర" కార్యక్రమంలో మంత్రాలయం టిడిపి ఇనిచార్జ్ రాఘవేంద్ర రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ప్రజలు తమ ఇంటి పరిసరాలు, వీధులను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సురేష్ నాయుడు మాట్లాడుతూ ప్రతి గ్రామం పరిశుభ్రంగా ఉంటేనే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రతి వ్యక్తి పరిశుభ్రతపై బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి ర్యాలీగా వెళ్లి బస్టాండ్ ప్రాంతంలో ఉన్న చెత్తకుప్పలను తొలగించి పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ వెంకటపతి రాజు, టిప్పు సుల్తాన్, పట్టాభి చిన్న, చౌదరి బసవరాజు, సతీష్ నాయుడు, అడిగోప్ప గౌడ, రామలింగ, కురువ వీరేష్, గిరి, నబిసాబ్, ముకన్నా, బాదినేహాల్ సొసైటీ చైర్మన్ మారెప్ప, కత్తికి చంద్ర, మహాదేవ, రమేష్, రాజనంద, అధికారులు ఎంపీడీవో స్వర్ణలత, సిఐ యుగంధర్, పంచాయతీ సెక్రెటరీ, సచివాలయం సిబ్బంది,పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్లాస్టిక్‌కు చెక్ స్వచ్ఛ నంద్యాలకై.. వినూత్న కార్యక్రమం

: సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలనపై కఠిన చర్యలు

నంద్యాల, మే 16,ప్రభాతవార్తప్రతినిధి :

పరిశుభ్రమైన నంద్యాల నిర్మాణంలో ప్రజల బాగస్వామ్యం అత్యంత కీలకమని స్వచ్ఛత ప్రతి పౌరుడి సామాజిక బాధ్యతగా భావించాలని రాష్ట్ర న్యాయ ముస్లింమైనార్టి సంక్షేమ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి శ్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్రా కార్యక్రమంలో భాగంగా శనివారము నంద్యాల పట్టణంలోని గాందీచౌక్ మార్కెట్ బజార్ ప్రాంతం లో ప్రత్యేక పారిశుద్య కార్యక్రమంలో జిల్లా కలెక్టరు రాజకుమారితోపాటు మంత్రి పాల్గొన్నారు. ఈసంద ర్భముగా కలెక్టరు మంత్రి స్వయంగా పారిశుద్య పనులను పరిశీలించి అదికారులకు పలు సూచనలు చేశారు. నంద్యాల నియోజక వర్గంను పరిశుభ్రత పచ్చదనములో రాష్ట్రానికి అదర్శంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వం లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యంగా మార్కెట్‌ప్రాంతాల్లో వ్యాపారులు చెత్తను రోడ్డపై కాలువల్లో వేయకుండద మున్సుపల్ వాహనాలకే అందించాలని సూచించారు. స్వచ్ఛ అంద్రా అనేది కేవలము ప్రభుత్వం కార్యక్రమం మాత్రమే కాదు ప్రతి ఇంటి బాద్యతగా భావించాలని ప్రజల సహకారము లేకుండా ఏ కార్యక్రమము విజయవత్మఉ కాదని మంత్రి పిలుపు నిచ్చారు.

ప్లాస్టిక్ ఇస్తే నిత్యవసరాలు బహుమతి

స్చ్ఛ సర్వేక్షణ్ 2025,2026 కార్యక్రమంలో బాగంగా నంద్యాల మున్సుపాల్టి పరిదిలో ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణకు వినూత్న ంగా ఏర్పాటు చేసిన వెస్ట్ ప్లాస్టిక్ మార్పిడి కేంద్రంను మంత్రి ఫరూక్ జిల్లా కలెక్టరు ప్రారింబించారు.ప్లాస్టికన కవర్లను కాల్చడము ఖాళీ ప్రదేశాల్లో పడేయడము వల్ల పర్యావరణానికి తీవ్రమైన హానీ కలుగుతోందని చెప్పారు. ఈ కేంద్రములో ప్రజల 1కిలో ప్లాస్టిక్ వ్యర్థాలను అంద చేస్తే 1కిలో చెక్కెర లేదా 1కిలో బాంబినో సేమియా లేదా 6 కోడిగ్రుడ్లును ప్రోత్సాహకంగా అందజేస్తు న్నట్లు మంత్రి వెల్లడించారు. కార్యక్రమములో పాల్గొన్న పలువురుపట్టణ ప్రజలకు మంత్రి కలెక్టర్లు చెక్కెరా సుమియా ప్యాకెట్లు పంపిణీ చేవారకు.

చెత్త పారబోసేవారిపై కఠిన చర్యలు

వ్యాపారులు రాత్రి వేళ్లల్లో దుఖాణాల చెత్తను రోడ్డుపై డ్రైనేజీల్లో వేయడము వల్ల కాలువలు మూసుకుని పోయి పట్టణం కలుషితము అవుతుందని మంత్రి అందోళనవ్యక్తంచేశారు. ప్రజాఆరోగ్యానికి హానీకర ముగా మారుతున్న ఈ పరిస్థితునలు నివారించేందుకు సిసికెమోరాల ద్వారా నిఘా పెట్టిట్రాపిక్ మరియు సివిల్ పోలీసుల సహకారముతో జరిమానాలు విదిస్తామని హెచ్చరించారు. అవసరమైతే ట్రేడ్ లైనన్సులు కూడా రద్దు చేసి చర్యలు తీసుకుంటామరని స్పష్టము చేశారు. ప్లాస్టిక్ కాగితము వంటిఒ వ్యర్థాలను సేకరించే పేదలకు ఇది ఉపాది అవకాశంగా మారుతుందని వాఉ సేకరించిన వ్యర్థాలను అంద చేస్తేఉపాదితో పాటు పోషకాహార పదార్థాలు కూడా అందించేలా చర్యలుతీసుకుంటామని మంత్రి వెల్లడించారు.

ముస్లిం పేద విద్యార్థులకు ఉచిత కోచింగ్ అవకాశాలు

నంద్యాల టౌన్, మే16,ప్రభాతవార్త :

జిల్లాలో ముస్లిం పేద విద్యార్థులకు ఉన్నత విద్యా అవకాశాలను కల్పించేందుకు ఈ నెల 17వ తేది నిర్వహించస్తున్న తాలీమ్ ఏ హునర్ ఎడ్యుకేషన్ మిసన్ టూటెంటు టెస్టు పరీక్షకు సంబందించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టరు రాజకుమారి శనివారము ఒక ప్రకటనలో తెలిపారు. ఈటాలెంటు టెస్టుకు 10వ తరగతి ఉత్తీర్ణులైన ముస్లిం పేద విద్యార్థులు అర్హులనిచెప్పారు. ముఖ్యంగా 450 మార్కులకు పైగా సాదించినవరు దరఖాస్తు చేసుకోనే అవకాశము కల్పించామని చెప్పారు. అలాగే సిబియస్ఈ ఐసియస్ఈ వంటి పరీక్షల్లో 75శాతము మార్కులు సాదించిన విద్యార్థులు కూడాఅర్హులని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అందిన దరఖాస్తులల్లో ప్రతిబ అదారముగా కేవలము 250మంది విద్యార్థులను మాత్రమే ఎంపిక చేయన్నుట్లు కలెక్టరు వెల్లడించారు.

కుప్పగల్‌లో పోలీసుల భారీ కార్డన్ సెర్చ్

: 48 అక్రమ మద్యం బాటిళ్లు సీజ్..

: ఆపరేషన్ వజ్రప్రహార్‌తో డ్రగ్స్ పై ఉక్కుపాదం

ఆదోని క్రైమ్, మే16 ప్రభాతవార్త:

రాష్ట్రవ్యాప్తంగా మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా చేపట్టిన "ఆపరేషన్ వజ్రప్రహార్"లో భాగంగా కర్నూలు జిల్లా పోలీసులు శనివారం ఉదయం కుప్పగల్ గ్రామంలో భారీ స్థాయిలో "కార్డన్ అండ్ సెర్చ్" నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే గ్రామాన్ని చుట్టుముట్టిన పోలీసులు ఇంటింటికీ తనిఖీలు చేపట్టి అక్రమ కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపారు. డీజీపీ శ్రీ హరీష్ కుమార్ గుప్తా, ఐపీఎస్ ఆదేశాల మేరకు, ఈగల్ చీఫ్ శ్రీ ఆకే రవి కృష్ణ, ఐపీఎస్(ఐ జి పి) పర్యవేక్షణలో, జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్, ఐపీఎస్ ఆధ్వర్యంలో పెద్ద తుంబలం పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఆపరేషన్ జరిగింది. ఉదయం 6 గంటల నుంచే ప్రత్యేక బృందాలు గ్రామంలోని అనుమానాస్పద ప్రాంతాలు, అద్దె ఇళ్లు, ఖాళీ భవనాల్లో ముమ్మర తనిఖీలు చేపట్టాయి. ఈ సోదాల్లో మొత్తం 48 అక్రమ మద్యం బాటిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. అలాగే గ్రామంలోని పాత నేరస్థులు, గంజాయి కేసుల్లో ఉన్న ముద్దాయిలు, గొడవలకు పాల్పడే అవకాశం ఉన్న ట్రబుల్ మాంగర్లను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామంలోని రైతులు, యువతకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించిన అధికారులు, "డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత" అని

పేర్కొన్నారు. అనంతరం పోలీసులు, గ్రామస్తులు కలిసి "వజ్రప్రహార్ ప్రతిజ్ఞ" చేశారు. పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ.. గంజాయి, డ్రగ్స్ లేదా అక్రమ మద్యం అమ్మకాలపై సమాచారం ఉంటే వెంటనే ఏపీ ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972కు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ ఆపరేషన్‌లో ఆదోని రూరల్ సిఐ సి. నల్లప్ప, 2 టౌన్ సిఐ రాజశేఖర్, 1 టౌన్ ఎస్ఐ విజయ్ కుమార్, పీసీఆర్ ఎస్ఐ గోపాల్, పెద్ద తుంబలం ఎస్ఐ విద్యశ్రీతో పాటు సుమారు 25 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

గౌరీ గోపాల్ ఆవాస్ భవన్ నిర్మాణానికి కోటి రూపాయలు విరాళం

: అందజేసిన మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్

కర్నూలు సీటీ, మే16, ప్రభాతవార్త:

కర్నూల్ నగర శివారులోని మునగాలపాడు గ్రామం వద్ద కేశవ స్మృతి మండలి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న గౌరీ గోపాల్ ఆవాస్ భవన్ నిర్మాణానికి మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ కోటి రూపాయల విరాళాన్ని అందజేశారు. తన ఆభరణాలను పేదల కొరకు వినియోగించాలని తన తల్లి గారి కోరిక మేరకు ఆమె డబ్బును తన తల్లి ,తండ్రి గారి పేరు అయినా గౌరీ గోపాల్ పేరు మీదుగా ఈ విరాళాన్ని ఇస్తున్నట్లుగా టీజీ వెంకటేష్ తెలిపారు. ఈ భవనంలో అనాధ పిల్లలకు వికలాంగులకు సౌకర్యాలు కల్పించడంతోపాటు విద్యను అందిస్తారని టీజీ వెంకటేష్ తెలిపారు. కేశవ స్మృతి మండలి అధ్యక్షులు ఎన్విఎస్ గుప్తా కు కోటి రూపాయల చెక్కును మంత్రి టీజీ భరత్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కేశవ శృతి మండలి నాయకులు పాల్గొన్నారు.

ఆదోనిలో అగ్నిప్రమాదం..!

: గడ్డివాము దగ్ధం.. 1.5 లక్షల ఆస్తి నష్టం

ఆదోని క్రైమ్, మే 16, ప్రభాతవార్త:

ఆదోని పట్టణంలోని నిజాముద్దీన్ కాలనీ ప్రాంతంలో ఈరోజు ఉదయం అలీషా బాయ్ ఇంటి పక్కన ఉన్న గడ్డివాముకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించిన ఘటన స్థానికంగా అందోళన కలిగించింది. ఈ అగ్ని ప్రమాదంలో సుమారు ..1,50,000 వరకు ఆస్తి నష్టం జరిగినట్లు సమాచారం. సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ అధికారులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ప్రమాదం మరింత విస్తరించకుండా అడ్డుకోవడంతో పెద్ద ప్రమాదం తప్పినట్లు స్థానికులు తెలిపారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పూర్తి స్థాయిలో విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే నష్టపోయిన కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకొని, తక్షణమే తగిన నష్టపరిహారం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కొరకు ప్రత్యేక చర్యలు : మంత్రి

కర్నూలు అర్భన్ మే 16 ప్రభాతవార్త :

కర్నూలు నగరంలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణపై ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు. "స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా వీనస్ కాలనీ రైతు బజార్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి, జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి పాల్గొని స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ప్రజలకు జ్యూట్ బ్యాగులు పంపిణీ చేసి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలులో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, నగర పరిశుభ్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. నగరంలో కుక్కల బెడద నియంత్రణకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి మాట్లాడుతూ గార్గేయపురం వద్ద ఎంఆర్ఎఫ్ కేంద్రం, ఐఎస్డబ్ల్యూఎమ్ ప్లాంట్, 15 మెగావాట్ల వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ త్వరలో అందుబాటులోకి వస్తాయని తెలిపారు. నగర పారిశుధ్య నిర్వహణ కోసం మూడు దశల్లో 91 ఈఆటోలు అందించనున్నట్లు చెప్పారు. జిల్లాలో 45 లక్షల మొక్కలు నాటే లక్ష్యంతో గ్రీన్ కవర్ పెంపుపై చర్యలు చేపడుతున్నామని, లెగసీ వేస్ట్ తొలగింపు పనులు వేగంగా కొనసాగుతున్నాయని వెల్లడించారు. నగరంలో రోడ్లు, వీధి దీపాలు, తాగునీటి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూలు మున్సిపల్ కమిషనర్ ఓబులేసు, ఇంచార్జి కర్నూలు ఆర్డీఓ అనురాధ, మార్కెటింగ్ ఏడి నారాయణమూర్తి, కల్లూరు తహసీల్దార్ ఆంజనేయులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకం ఆరోగ్యానికి ప్రమాదం: మున్సిపల్ కమిషనర్

ఎమ్మిగనూరు టౌన్,మే 16,ప్రభాతవార్త:



స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా ఎమ్మిగనూరు పురపాలక సంఘం ఆధ్వర్యంలో ప్లాస్టిక్ రహిత రాష్ట్రాన్ని నిర్మిద్దాం అనే మే నెల థీమ్‌తో శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే డా.బి.వి. జయ నాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం నుంచి సోమప్ప సర్కిల్ వరకు ర్యాలీ కొనసాగింది.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం మానవ ఆరోగ్యానికి, పర్యావరణానికి తీవ్ర ముప్పుగా మారిందన్నారు. ప్రతి ఇంటి నుంచి వచ్చే చెత్తను తడి, పొడి చెత్తగా వేరు చేసి ప్లాస్టిక్ వ్యర్థాలను ప్రత్యేకంగా మున్సిపల్ సిబ్బందికి అందించాలని ప్రజలకు సూచించారు.ప్లాస్టిక్ కప్పుల్లో టీ, కాఫీ వంటి పానీయాలు సేవించడం ఆరోగ్యానికి హానికరమని, వాటికి బదులుగా గాజు గ్లాసులు, స్టీల్ లేదా పింగాణి పాత్రలు ఉపయోగించాలని సూచించారు. ప్రతిరోజూ మైక్రో ప్లాస్టిక్స్ ఆహారంలోకి చేరుతున్నాయని, దీని వల్ల క్యాన్సర్, గ్యాస్ట్రిక్ సమస్యలు, చర్మవ్యాధులు, జన్యు మార్పులు, గుండె సంబంధిత సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించి పర్యావరణ హిత వస్తువులను వినియోగించాలని కమిషనర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డీఈ రాజు నాయక్, డీఈ నీరజ శ్రీకాంత్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు, మెప్మా సిఎంఓ జయవర్ధన్, సచివాలయ, మెప్మా సిబ్బంది, పాల్గొన్నారు.

నేడే కురువ విద్యార్థుల ప్రతిభా పురస్కార ప్రధానోత్సవం

: కర్నూలు జిల్లా కురువ సంఘం.

కర్నూలు సీటీ, మే16, ప్రభాతవార్త :

ఈనెల 17వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు కర్నూలు నగర సమీపంలోని పెద్దపాడు రోడ్‌లోని ఏ.పీ.మోడల్ స్కూల్ ప్రక్కన ఉన్న శ్రీ భీరలింగేశ్వర స్వామి ప్రాంగణం నందు కురువ విద్యార్థుల ప్రతిభా పురస్కార ప్రధానోత్సవం జరుగుతుందని జిల్లా అధ్యక్షులు పత్తికొండ శ్రీనివాసులు,ప్రధాన కార్యదర్శి ఎంకే రంగస్వామి అసోసియేట్ అధ్యక్షులు గుడిసె శివన్న, కోశాధికారి కే.సి.నాగన్న ఉపాధ్యక్షులు పెద్దపాడు ధనుంజయ, బి. వెంకటేశ్వర్లు, కె. టి.ఉరుకుందు కత్తి శంకర్ నగర అధ్యక్షులు తవుడు శ్రీనివాసులు తెలియజేశారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో పదవ తరగతి ఇంటర్ మీడియేట్ పరీక్షలు అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులు కర్నూలు జిల్లా కురువ సంఘం తరపున కర్నూలు పార్లమెంటు సభ్యులు శ్రీ బస్తిపాటి నాగరాజు గారి చేతుల మీదుగా మేమెంటో ప్రతిభా పురస్కారం అందుకోవాలని కోరారు. తల్లిదండ్రులు కురువ సంఘం నాయకులు కురువ కులస్థులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బి.సి.తిరుపాలు,వెంకటేశ్వర్లు దివాకర్,మద్దిలేటి,వీరన్న పెద్దపాడు పుల్లన్న తదితరులు పాల్గొన్నారు.

మైనర్‌లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రుల పైన కేసు నమోదు

: పట్టణ సీఐ ఇంతియాజ్ భాష

డోన్ మే 16 ప్రభాతవార్త :

డోన్ పట్టణంలో మైనర్ బాల బాలికలకు వాహనాలు ఇస్తే మాత్రం తల్లిదండ్రుల పైన కూడా కేసు నమోదు చేస్తామని పట్టణ సీఐ ఇంతియాజ్ భాష తెలిపారు శనివారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ మైనర్లు వాహనాల నడుపుతూ రాస్ డ్రైవింగ్ చేస్తూ ప్రమాదాలు కారణం అవుతున్నందున అట్టి వారి పైన పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు మైనర్ల అయినందున వాళ్లు తల్లిదండ్రుల పైన కూడా చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు టూ వీలర్లు నడుపుతున్న మైనర్లను ఆపి వారి తల్లిదండ్రులను పిలిపించి వారికి కౌన్సిలింగ్ చేసి ఒక్కొక్కటి టూవీలర్ కు 5000 రూపాయలు జరిమానా విధించడం జరిగిందని తెలిపారు మైనర్లకు వాహనాలు ఇవ్వడం వల్ల వారికి తెలిసో తెలియకో స్పీడ్ గా పోవడం రోడ్డు నిబంధనలు పాటించకపోవడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు చూసుకోవాల్సి న బాధ్యత ఉందని తెలిపారు మైనర్ రోడ్ ఎక్కితే మాత్రం ఒకసారి 5000 రెండోసారి దొరికితే 10000 తప్పనిసరిగా జరమాన విధించక తప్పదని హెచ్చరించారు

భూగర్భ జలాల పరిరక్షణ పెంపుదల లక్ష్యంగా ఇంకుడు గుంతలు త్రవ్వండి

కోవెలకుంట్ల. మే 16,ప్రభాతవార్త :

భూగర్భ జలాల పరిరక్షణ పెంపుదల లక్ష్యంగా ఇంకుడు గుంతలు త్రవ్వాలని రాష్ట్ర రోడ్డు భవనాలు,పెట్టుబడులు,మౌళిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్దనరెడ్డి అదేశించారు. స్వచ్ఛంధ్రా, స్వర్ణాంధ్ర కార్యాక్రమంలోబాగంగా శనివారము మండల కేంద్రమైన సంజామలలో అయన పాల్గొన్నారు. ఈసందర్భముగా అక్కడ చేపట్టి ర్యాలో అయన పాల్గొన్నారు. ప్లాటిక్ నివారించి భూగర్భ జలాలు పెంచాలంటు చేపట్టిన ర్యాలో మంత్రి పాల్గొనిఅనంతరము టిడిపి కార్యాలయంనుండి అసువత్రి వరకు మానహారము చేపట్టారు.ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలు చెట్ల పెంపకమువల్ల కలిగే లాబాలు అవగామణ కలిగే విదగము ప్లేకార్డులు చేతపట్టి ర్యాలీ చేశారు.అనంతరము ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్తాల గురించి మంత్రి నుండి ప్రసంగించారు. అక్కడే ఉపాది పథకము కింద చేపట్టనున్న ఇంకుడు గుంతనుఅయన త్రవ్వి భూమి పూజ చేశారు. ఈసందర్భబముగా ఈ ర్యాలీలో అదికారులు, స్వయం సంఘాల మహిళలు, టిడిపి నాయకుడు పెండేకంటి కిరణకుమారు తదితరులు పాల్గొన్నారు.ఈసందర్భముగా సాథనిక దుఖాణాలను మంత్రి సందర్శించి ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన కల్పిస్తూ స్లాస్టిక్ నిషేదానికి పూర్తి సహకారము అందించాని షాపు యజమానులను కోరారు. రాబోవు రోజుల్లో ప్లాస్టిక్ వినయోగముపై నిబందనలు కఠినంగా అమలు చేస్తామని నిబందనలు ఉల్లంఘించిన వారిపై అదికారులు చర్యలు తీసుకోవడములో వెనుకాడరని మంత్రి హెచ్చరించారు.